మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శుక్రవారం
24-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 296
పేజీలు : 8

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

కార్తీక మాసం, శుక్రవారం, తిథి. ద్వాదశి సా.07.07 వరకు, నక్షత్రం: రేవతి, సా:04.01 వరకు, వర్జ్యం: ఉ.11.06-12.38 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.42-09.27 వరకు, రాహుకాలం: ఉ.10.39-12.02 వరకు

మధురను దర్శించుకున్న ప్రధాని మోడీ

2

దుబ్బాకకు పట్టిన శని కేసీఆర్

అమెరికాలో బాత్‌రూమ్‌లు కడిగేవాడ్ని మంత్రిని చేశాడు

డిసెంబర్‌లో కేసీఆర్ ఇంటికి వెళ్లడం ఖాయం

కొత్త ప్రభాకర్‌రెడ్డి గడీల దగ్గర కాపలాదారుడు

దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

చెరుకు శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

వివరాలు.. 2లో

ప్రజలే మాకు బాస్‌లు

బీఆర్ఎస్ పార్టీ ఢిల్లీకి గులాం కాదు..

ఢిల్లీలో మాకు బాస్‌లు లేరు..

తెలంగాణ కోసమే బీఆర్ఎస్ పుట్టింది

నిరంతర కరెంట్‌తో కార్మికులకు ఉపాధి

పటాన్‌చెరు సభలో సీఎం కేసీఆర్ వెల్లడి

వివరాలు.. 2లో

దొరల పాలన పోవాలి.. మార్పు రావాలి

పోరాటాల గడ్డ.. హుజురాబాద్ అడ్డా..

తెలంగాణలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యం..

ఇవి ఆషామాషీ ఎన్నికల కావు.. దొరలకు, ప్రజలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు.. ఈ ఎన్నికల్లో ప్రజలే గెలవాలి

6 పేజీలో చదవండి

'పనౌటీ' వ్యాఖ్యలపై రాహుల్‌కు

ఈసీ నోటీసులు..

న్యూఢిల్లీ, నవంబర్ 23 : ప్రధాని నరేంద్రమోడీని ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ చేసిన 'పనౌటీ'(చెడు శకునం) వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ వ్యాఖ్యలపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) రాహుల్ గాంధీకి నోటీసులు పంపింది. అహ్మదాబాద్ నరేంద్రమోడీ స్టేడియంలో భారత్, ఆస్ట్రేలియా వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచును ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ అక్కడికి వెళ్లడం వల్లే ఇండియా మ్యాచ్ ఓడిపోయిందనే ఉద్దేశంతో ఈ వ్యాఖ్యలు చేశారు. మన ఆటగాళ్లు దాదాపుగా వరల్డ్ కప్ గెలిచారు, కానీ చెడు శకునం వల్ల ఓడిపోయారు అంటూ

..మిగతా 2లో

ప్రచారంలో కాంగ్రెస్ దూకుడు

నేడు కొత్తగూడెంలో ప్రియాంక రోడ్ షో

హైదరాబాద్, నవంబర్ 23 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తుంది. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన జాతీయ స్థాయి అగ్రనేతలు వరుసగా ప్రచార పర్వంలో జోరు చూపిస్తున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్ర నేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ తెలంగాణలో ప్రచారం చేశారు. ప్రియాంక గాంధీ తెలంగాణలో మలి విడత ప్రచారంలో

..మిగతా 2లో

బీఆర్ఎస్‌దే మళ్ళీ అధికారం

ధరణి, 24గంటల కరెంటు, రైతుబంధు వద్దన్న కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

హుజూర్‌నగర్‌లో సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

రాష్ట్ర ఐటీ అండ్ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్

హుజూర్‌నగర్, నవంబర్ 23 (మనంన్యూస్): తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తుందని హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని 4సంవత్సరాల కాలంలోనే ఘననీయంగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని రాష్ట్ర ఐటీ అండ్ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ రోడ్ షో

..మిగతా 2లో

గోల్‌మాల్ గంగుల

బియ్యం టెండర్లలో గోల్‌మాల్‌పై ప్రమాణం చేయడానికి సిద్ధమా?

రూ.1300 కోట్ల గోల్‌మాల్ చేసినట్లు నేను నిరూపిస్తా

రేషన్ బియ్యం, వడ్ల కొనుగోలు పైసలన్నీ కేంద్రానివేనని నిరూపిస్తా

కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్

కరీంనగర్, నవంబర్ 23 (మనం బ్యూరో) : పౌరసరఫరాల శాఖ మంత్రిగా గంగుల కమలాకర్ బియ్యం టెండర్లలో రూ.13 వందల కోట్ల గోల్‌మాల్ చేశారని నిరూపించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ చెప్పారు. గంగుల కమలాకర్

..మిగతా 2లో

తెలంగాణలో బహుజనుల జెండా ఎగరవేస్తాం

బహుజనుల రాజ్యాధికారం కోసమే పుట్టిన బీఎస్పీ

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షిరాం ఆశయాలతో ముందుకు వెళుతున్నాం

2

రాజకీయంగా బలహీనవర్గాలను అణగదొక్కడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రయత్నిస్తున్నాయి

బీఎస్పీ ఎన్నికల ప్రచార సభలో జాతీయ అధ్యక్షురాలు మాయవతి

సీఎం సారూ జర మా సమస్యలు తీర్చుండ్రి

వివరాలు.. 5లో

అరిఘోస పడుతున్న వేలాది రిటైర్డ్ కార్మికులు, సమస్యలు తీర్చమని వేడుకోలు

నేడు మంచిర్యాలలో ఆశీర్వాద సభ ఎన్నికల ప్రచారంలో కేసీఆర్

వివరాలు.. 2లో

తెలంగాణలో వచ్చేది ఇందిరమ్మ రాజ్యం

కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ విజయశాంతి

కాంగ్రెస్‌దే అధికారం

బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారు

2

ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

బంగారు తెలంగాణ పేరిట కేసీఆర్ మోసం

3

సామాజిక తెలంగాణ బీజేపితోనే సాధ్యం

ప్రజల కోసం పరితపించే నాయకుడు రఘునందన్‌రావు

రఘునందన్ గెలుపు నియోజకవర్గ అభివృద్ధికి మలుపు

జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్

కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది

సంస్కారం లేని వ్యక్తి మంత్రిగా ఉంటే అభివృద్ధి కాదు అధోపాతాళానికే

కేసీఆర్‌ను గద్దె దించాల్సిన సమయం ఆసన్నమైంది

బిఆర్ఎస్‌కు దోచుకోవడం తప్ప అభివృద్ధి చేయడం తెలియదు

రఘునందన్‌రావును గెలిపించి బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి

నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్

వివరాలు.. 3లో

ప్రకాశ్‌రాజ్‌కు ఈడీ షాక్

నోటీసులు జారీ!

రూ.100 కోట్ల మోసం కేసులో విచారణ..

2

మంచిమాట

నేనే అంతా అనుకుంటే
అహంకారం, మనదే
అంతా అనుకుంటే
మమకారం..
ఏమీ లేదనుకుంటే
నిర్వికారం, ఒకరికొకరు
తోడైతే సహకారం.

శుభోదయం

మధురను దర్శించుకున్న ప్రధాని మోడీ

లక్నో, నవంబర్ 23 : ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం మథురలో ప్రధాని నరేంద్ర మోదీ శ్రీ కృష్ణ జన్మ భూమి ఆలయాన్ని దర్శించుకున్నారు. బ్రజ్‌రాజ్ ఉత్సవ్, మీరాబాయి జన్మోత్సవ్ సందర్భంగా ప్రధాని అక్కడ పర్యటించారు. ఎన్నికల ప్రచారానికి కాస్తంత విరామం ఇచ్చారు. ఆయన వెంట సీఎం యోగి ఆదిత్య నాథ్, మంత్రులు ఉన్నారు. నగరంలోని బాంకే బిహారీ ఆలయాన్ని కూడా ప్రధాని సందర్శించారు. బ్రజ్ రాజ్ ఉత్సవ్‌లో భాగంగా నవంబర్ 23 నుండి 25 వరకు సంత్ మీరాబాయి ఫెస్ట్ నిర్వహిస్తారు. మీరాబాయి జీవితాన్ని వర్ణించే నృత్య దృశ్యాన్ని ప్రధాని తిలకించారు. మీరాబాయికి అంకితం చేస్తూ వెటర్నరీ యూనివర్సిటీ క్యాంపస్‌లోని దీనదయాళ్ ఉపాధ్యాయ్ ఆడిటోరియంలో శుక్ర, శనివారాల్లో జాతీయ సదస్సు జరగనుంది. ఈ కార్యక్రమంలో దేశంలోని ప్రముఖ పండితులు తమ అభిప్రాయాలను పంచుకుంటారు. మీరాబాయి జన్మోత్సవ్ సందర్భంగా 1979లో రిలీజ్ అయిన 'మీరా' చిత్రాన్ని శుక్రవారం రూపమ్ టాకీస్‌లో రీరిలీజ్ చేయనున్నారు.

ప్రచారంలో కాంగ్రెస్ దూకుడు

పాల్గొననున్నారు. ప్రియాంక గాంధీ నేటి నుంచి ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు ప్రియాంక గాంధీ పర్యటన ఖరారయింది. ప్రియాంక గాంధీ 10 నియోజకవర్గాలల్లో ప్రచారం చేయనున్నారు. 24వ తేదీన ఉదయం 11గంటలకు పాలకుర్తిలో ప్రియాంక సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు హుస్నాబాద్, సాయంత్రం 4గంటలకు ధర్మపురిలో సభలో ప్రసంగిస్తారు. 25వ తేదీన పాలేరు, ఖమ్మం, వైరా, మధిర నాలుగు నియోజకవర్గాలలో ప్రియాంక గాంధీ ప్రచారం చేయనున్నారు. నేడు కొత్తగూడెం రోడ్ షోలో ప్రియాంక గాంధీ, సీపీఐ నేత డి. రాజా పాల్గొననున్నారు. కొత్తగూడెంలో ప్రియాంక గాంధీ రోడ్ షోలో పాల్గొననున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయాన్ని కాంక్షిస్తూ రోడ్ షో, ప్రజా భేరి సభలో ప్రియాంక గాంధీ, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా పాల్గొననున్నారు. ఓల్డ్ డిపో నుంచి త్రీ టౌన్ వరకు రోడ్ షో నిర్వహించనున్నారు. రేపు రాత్రి ఖమ్మంలో ప్రియాంక గాంధీ బస చేయనున్నారు. ఎల్లుండి పాలేరు, ఖమ్మం వైరా, మధిర నియోజకవర్గాలల్లో ప్రియాంక గాంధీ ప్రచారం చేయనున్నారు.

ప్రకాశ్‌రాజ్‌కు ఈడీ షాక్..

చెన్నై, నవంబర్ 23 : సీనియర్ నటుడు ప్రకాష్ రాజ్‌కు ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) సమన్లు జారీ చేసింది. ప్రణవ్ జ్యువెలర్స్ మనీలాండరింగ్ కేసులో ఈడీ నోటీసులిచ్చింది. ప్రస్తుతం ఆయన ప్రణవ్ జువెలర్స్‌కు బ్రాండ్ అంబాసిడర్గా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆ సంస్థ నుంచి అందుకున్న చెల్లింపుల వివరాలను సమర్పించాలంటూ ఈడీ నోటీసుల్లో పేర్కొంది. దాదాపు రూ.100కోట్ల స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో చెన్నైలో విచారణకు హాజరు కావాలని సూచించింది. కాగా.. తిరుచ్చికి చెందిన ప్రణవ్ జ్యువెలర్స్ సంస్థపై ఈ కేసు నమోదైంది. ఆ సంస్థకు ప్రకాశ్ రాజ్ ప్రచారకర్తగా ఉన్నందునే విచారణకు పిలిచింది. కాగా.. గత కొంతకాలంగా బీజేపీపై ప్రకాశ్ రాజ్ తీవ్ర విమర్శలు చేస్తున్న సంగతి తెలిసిందే.

తిరుచ్చికి చెందిన ప్రణవ్ జువెలర్స్ కంపెనీపై నవంబర్ 20న ఈడీ దాడులు చేసింది. ఆ సంస్థ నుంచి లెక్కల్లో చూపని రూ.23.70 లక్షలు నగదు, కొన్ని బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ వెల్లడించింది. తమిళనాడు పోలీస్ ఆర్థిక నేరాల విభాగం నమోదు చేసిన కేసు ఆధారంగా మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. బంగారంపై పెట్టుబడుల పథకం పేరుతో ప్రజల నుంచి రూ.100 కోట్లు సేకరించిందని పోలీసులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

'పనౌటీ' వ్యాఖ్యలపై రాహుల్‌కు ఈసీ నోటీసులు..

(మొదటిపేజీ తరువాయి)

వ్యాఖ్యానించారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ విరుచుకుపడింది. ఈ వ్యాఖ్యలతో ఆయన మానసిక పరిస్థితి ఏంటో తెలుస్తోందని, వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ వ్యాఖ్యలపై బీజేపీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. దీంతో గురువారం రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇవ్వాలని ఈసీ నోటీసులు పంపింది. ఈ నెల 25న రాజస్థాన్‌లోని అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ క్రమంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అక్కడ విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. ఇరుపార్టీల నేతలు విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ మరోమారు అధికారంలోకి రావాలని అనుకుంటుంటే, బీజేపీ కాంగ్రెస్‌ను గద్దె దించాలని ప్రచారం చేస్తోంది. ప్రధాని మోడీతో పాటు బీజేపీ కీలక నేతలు, కాంగ్రెస్ నుంచి రాహుల్ గాంధీ వంటి వారు ప్రచారం చేస్తున్నారు.

తెలంగాణలో వచ్చేది ఇందిరమ్మ రాజ్యం

హసన్‌పర్తి, నవంబర్ 23 (మనం న్యూస్) : తెలంగాణలో ఏర్పడేది కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యమని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపైనర్ విజయశాంతి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటో డివిజన్ గుండ్ల సింగారంలో ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయశాంతి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ కుటుంబం తోపాటు మంత్రులు ఎమ్మెల్యేలు దోచుకొని దాచుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలకు, నిరుద్యోగులకు, రైతులకు, ఎలాంటి అభివృద్ధి చేయలేదని సీఎం కేసీఆర్‌పై మండిపడ్డారు. ముఖ్యమంత్రి తన కుటుంబ సభ్యులు మాత్రమే లక్షల కోట్లు సంపాదించాలని నిరుపేదల పేదలుగానే ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే రైతులకు పేదలకు మహిళలకు నిరుద్యోగులకు విద్యార్థులకు ఎన్నో సంక్షేమ పథకాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో మేనిఫెస్టోలో పొందు పరిచారని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500కు గ్యాస్ సిలిండర్, మహిళలకు 2500, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, రైతులకు అదనంగా క్వింటాలకు 500 రూపాయలు లాంటి ఎన్నో పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి అన్ని వర్గాలను కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని దోచుకుని దాచుకున్నాడని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి ప్రతి కుటుంబం మీద లక్షల రూపాయలు అప్పు వేసిన ఘనుడు కేసీఆర్ అని మండిపడ్డారు. ప్రజలు వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని ఓటర్లను విజయశాంతి అభ్యర్థించారు.

దుబ్బాకకు పట్టిన శని కేసీఆర్

దుబ్బాక/దుబ్బాక టౌన్, నవంబర్ 23 (మనం న్యూస్): ఉన్నత విద్యాభ్యాసం చేసి విద్యాబుద్ధులు నేర్చుకున్న గడ్డకు న్యాయం చేయాల్సిందిపోయి అల్లుడితో కలిసి దుబ్బాకకు రావాల్సిన నిధులను సైతం సిద్దిపేటకు, గజ్వేల్‌కు తరలిస్తూ దుబ్బాక నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ శనిలా దాపురించాడని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. గత కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప కొత్తగా బిఆర్ఎస్ హయాంలో దుబ్బాక నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి కానరావడం లేదన్నారు. గురువారం రోజున దుబ్బాక కాంగ్రెస్ పార్టీ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి చేపట్టిన విజయభేరి సభలో రేవంత్‌రెడ్డి పాల్గొని శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుండి దుబ్బాకకు ఎంతో ఘన చరిత్ర ఉందని, నాడు దుబ్బాకకు చెందిన దివంగత నేత ముత్యంరెడ్డి రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు సంపాదించి దుబ్బాకకు రావాల్సిన నిధులను ప్రభుత్వం నుండి తీసుకు వచ్చి దుబ్బాక నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక నీళ్లు, నిధులు, నియామకాలు అని చెప్పి అన్ని వర్గాల ప్రజలను కేసీఆర్ మోసం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడగానే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి నాటి నుండి నేటి వరకు రాష్ట్ర ప్రజలను పూర్తిగా మోసం చేశారన్నారు. అమెరికాలో బాత్‌రూమ్‌లు కడిగే తన కొడుకు కేటీఆర్‌ను తీసుకువచ్చి మంత్రిని చేశాడని, ఆయనేమో తండ్రిని చూసి ఎగిరెగిరి పడుతున్నాడన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనకు, వారి అధికార అహంకారాన్ని త్వరలోనే బొందపెట్టాలని, డిసెంబర్ నెలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, కేసీఆర్ ఇంటికి వెళ్లడం రెండూ ఒకేసారి జరుగుతాయన్నారు. నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ఇంత వరకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో సాగుతున్న గడీల పాలనను ప్రజలంతా చేయి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, నేడు దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలుచున్న కొత్త ప్రభాకర్‌రెడ్డి గడీల వద్ద కాపలాదారుడిలా వ్యవహరిస్తాడన్నారు. అయితే మూడేళ్లపాటు ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్‌రావుకు తన పార్టీ కార్యకలాపాలు చూసుకోవడానికే సమయం సరిపోయింది తప్ప దుబ్బాక ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. బిఆర్ఎస్, బీజేపి పార్టీలు రెండూ ఒకే గూటి పక్షులని, గల్లీలో తిట్టుకొని ఢిల్లీలో కలుసుకునే నాయకులన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజలపై మోయలేని భారాన్ని మోసంధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చివేశారని మండిపడ్డారు. మరోవైపు దుబ్బాకకు రావాల్సిన నిధులను మంత్రి హరీష్‌రావు సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్లకు తరలించి దుబ్బాక ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత నేత ముత్యంరెడ్డి దుబ్బాక నియోజకవర్గంలో చేసిన సేవలు ఎనలేనివని, ఆయన వ్యవసాయ రంగంలో ఈ ప్రాంతంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. కావున ప్రజలంతా రాష్ట్రంలో సాగుతున్న ఈ రాక్షస పాలనను అంతమొందించానికి ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటేసి దుబ్బాక కాంగెరస్ అభ్యర్థిగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అంతేకాకుండా రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది సైతం కాంగ్రెస్ పార్టీయే అని, కాంగ్రెస్‌తోనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొంగరి రవి, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు రెడ్డి, మంద శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బురాని శ్రీకాంత్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోల్ మాల్ గంగుల

(మొదటిపేజీ తరువాయి)

నిజంగా తప్పు చేయలేదని భావిస్తేదేవుడి గుడి వద్దకొచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. రేషన్ షాపుల్లో పేదలకు ఇచ్చే ఉచిత బియ్యం పైసలన్నీ కేంద్రమే భరిస్తోందన్నారు. ఐకేపీ కేంద్రాలు, ధాన్యం కళ్లేలా వద్ద రైతుల నుండి కొనే వడ్ల పైసలన్నీ కేంద్రమే చెల్లిస్తోందన్నారు. వడ్లను సేకరించినందుకుగాను కేసీఆర్ ప్రభుత్వానికి బ్రోకరేజీ రూపంలో కమీషన్ కూడా కేంద్రమే ఇస్తోందన్నారు. వీటికి సంబంధించి లెక్కాపత్రంతో వివరాలు తనవద్ద ఉన్నాయని, బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. పౌరసరఫరాల మంత్రిగా ఉంటూ కరీంనగర్ ప్రజలకు ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, బీసీ మంత్రిగా ఉంటూ బీసీలకు బీసీ బంధు పైసలియ్యలేదన్నారు. వీటిపై తాను ప్రశ్నిస్తూ ప్రజల పక్షాన నిలబడితే కేసీఆర్ తనపై 74 కేసులు పెడితే గంగుల తనను అవినీతిపరుడిగా చిత్రీకరిస్తూ ప్రజలను దారి మళ్లించే కుట్ర చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గంగులకు ఆయన సవాల్ విసిరారు.. 'నేను నిజంగా అవినీతికి పాల్పడితే.. ఆ ఆస్తిపాస్తులకు సంబందించిన డాక్యుమెంట్లన్నీ తీసుకురా అవన్నీ ప్రజలకు రాసిచ్చేస్తా అట్లాగే నీ ఆస్తిపాస్తుల డాక్యుమెంట్లన్నీ నేను తీసుకొస్తా వాటిని నువ్వు ప్రజలకు రాసిచ్చేందుకు సిద్ధమా?' అంటూ ప్రశ్నించారు. ఎన్నికల్లో భాగంగా గురువారం బహుదూర్ ఖాన్ పేట, తాహెర్ కొండాపూర్ గ్రామాల్లో బండి సంజయ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి బండి సంజయ్‌కు ఘన స్వాగతం పలికారు. బండి సంజయ్ మాట్లాడుతూ వడగండ్ల వానతో పంట నష్టపోతే కేసీఆర్ ఈ జిల్లాకు వచ్చి ఎకరాకు రూ.10వేలు ఇస్తానని ఇప్పటి వరకు ఇచ్చాడా? అని ప్రశ్నించారు. తెలంగాణలో రైతులంతా నష్టపోయి ఏడుస్తుంటే నయా పైసా ఇయ్యలే.. మన సొమ్ము తీసుకుపోయి పంజాబ్‌లో ఇస్తాడా? అంటూ మండిపడ్డారు. బియ్యం టెండర్లలో 1300 కోట్ల గోల్ మాల్ చేయలేదని ప్రమాణం చేసే దమ్ముందా? అని సవాల్ విసిరారు. గోల్ మాల్ చేసిందనితను ఆధారాలతో సహా నిరూపిస్తా నన్నారు. ఉచిత రేషన్ బియ్యం పైసలన్నీ కేంద్రానివేనని నేను నిరూపిస్తా. రైతుల నుండి కొనుగోలు చేస్తున్న వడ్ల పైసలన్నీ ఇచ్చేది కేంద్రమేనని చివరకు వడ్లను సేకరించి ఎఫ్ సీఐకి అప్పగించినందుకు కేసీఆర్‌కు బ్రోకరేజీ కమీషన్ కూడా ఇచ్చేది కేంద్రమేనని నిరూపిస్తా నువ్వు సిద్ధమా? అని సవాల్ విసిరారు. బీటెక్ చదివి ఉద్యోగాల కోసం కష్టపడి కోచింగ్ తీసుకునే కావ్య లాంటి నిరుద్యోగులు రాష్ట్రంలో 50 లక్షల మంది ఉన్నారన్నారు. వాళ్ల పక్షాన పోరాడి జైలుకు పోయిన తను ప్రజల కోసం కొట్లాడితే కేసీఆర్ 74 కేసులు గిఫ్ట్‌గా ఇచ్చారన్నారు. నా ఆస్తిపాస్తి డాక్యమెంట్లన్నీ కరీంనగర్ ప్రజలకు రాసిస్తా అట్లాగే కమలాకర్ సంపాదించిన ఆస్తిపాస్తి డాక్యుమెంట్లన్నీ తను తీసుకొస్తే అవన్నీ ప్రజలకు రాసిస్తడా?.. దమ్ముంటే నా సవాల్‌కు సిద్ధమై రావాలని సవాల్ విసిరారు.

ప్రజలే మాకు బాస్‌లు

సంగారెడ్డి, నవంబర్ 23 (మనం న్యూస్): బీఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసం..హక్కుల సాధించుకోవడం కోసమని సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. గురువారం నాడు పఠాన్ చెరులోని ఎస్ఆర్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ...'మాకు ఢిల్లీలో బాస్‌లు ఉండరు.. మాకు బాస్‌లు మీరే.. కాంగ్రెస్ పార్టీ మూడు గంటల కరెంట్ చాలని అంటున్నారు. వారి హయంలో తాగడనికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ప్రజాస్వామ్యంలో ప్రజల వద్ద ఉండే ఓకే ఒక ఆయుధం ఓటు. రాబోవు రోజుల్లో కాలుష్యం లేని కంపెనీలు కూడా ఇక్కడికి వస్తాయి. మియపూర్ టు ఇస్నాపూర్ వరకు త్వరలోనే మెట్రో రైలు వస్తే పఠాన్ చెరు రూపు రేఖలు మారిపోతాయి. పఠాన్ చెరు అంటే ఒక మినీ ఇండియా. ఎండాకాలం వస్తే ఇక్కడ వలసలు పోయేవారు.. ఇప్పుడా ఆ సమస్య లేదు. ఒకప్పుడు ఇక్కడ తాగడానికి కలుషిత నీరు ఉండేది. మేము వచ్చాక మిషన్ భగీరథ నీళ్లు ఇచ్చాం. 2014లో మన తలసరి ఆదాయంలో 18వ స్థానంలో ఉండే..ఇప్పుడు తలసరి ఆదాయంలో నెంబర్ వన్ స్థానంలో ఉందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో పరిశ్రమలకు 24 గంటల కరెంట్ ఇవ్వడం వల్ల కార్మికుల సంపాదన పెరిగిందని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. కార్మికులు డబుల్ డ్యూటీలు చేసుకుని, పది రూపాయాలు మిగిలించుకుంటున్నారని కేసీఆర్ తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని, మహిపాల్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. పారిశ్రామిక కార్మికులకు మనవి చేస్తున్న. కాంగ్రెస్ రాజ్యం ఎట్ల ఉండే.. మన రాజ్యం ఎట్ల ఉంది. ఆనాడు కరెంట్ లేదు, మంచి నీళ్లు, సాగునీళ్లు లేవు. రాష్ట్రమంతా కూడా పెద్ద బాధ, రైతుల ఆత్మహత్యలు, చేనేతల ఆకలిచావులు, బతుకపోయి వలసపోయిన బిడ్డలు. మహబూబ్‌నగర్, నారాయణ్‌ఖేడ్ ప్రాంతాలకు చెందిన ప్రజలు.. ఎండాకాలం వస్తే హైదరాబాద్ బతుకుపోవుడు ఇదంతా మీరు చూశారు అని కేసీఆర్ తెలిపారు. పటాన్‌చెరు పారిశ్రామికవాడలో కాంగ్రెస్ రాజ్యంలో ఎన్నడూ కూడా కరెంట్ సక్కగా రాకపోవు. నాకు చాలా మంది కార్మికులు చెప్పారు. 24 గంటల కరెంట్ వల్ల రెండు షిఫ్టుల్లో పని చేసుకుంటున్నాం అని చెప్పారు. పది రూపాయాలు మిగిలించుకొని మా ఇండ్లకు పంపుతున్నామని చెబుతున్నారు. నాణ్యమైన 24 గంటల కరెంట్ రావడం వల్ల ఆ యజమానులు ఉత్పత్తి పెంచుతున్నరు. వాళ్లు లాభపడుతున్నరు. డబుల్ డ్యూటీలు చేసుకుని కార్మికులు సంపాయించుకుంటున్నారు. ఇది ఇంకా పెరుగుతది. ఎవరు ఆపిన ఆగదు. పాశమైలారంలో కూడా కామన్ ట్రీట్‌మెంట్ ఎలాంట్లు పెట్టి అక్కడ కూడా కాలుష్యాన్ని తగ్గిస్తున్నాం అని కేసీఆర్ స్పష్టం చేశారు. మీరు హైదరాబాద్‌లో అంతర్భాగం అయ్యారు కాబట్టి మీ గురించి నిరంతరం ప్రభుత్వంలో ఆలోచనలు జరుగుతూనే ఉంటాయి. కాలుష్య రహిత పరిశ్రమలకు నిలయంగా చేసుకుని ఈ పటాన్‌చెరును బాగా అభివృద్ధి చేసుకుందాం. ఇంతకు ముందు ఇక్కడ ఓట్ల సంఖ్య 2 లక్షలు ఉండే. ఇవాళ 4 లక్షలకు పోయింది. వీళ్లంతా దేశం మొత్తం నుంచి వచ్చారు. గతంలో నేను వచ్చినప్పుడు ఆర్డీవో ఆఫీసు, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, ఒక ఐటీఐ కాలేజీ కావాలని కోరారు. తెల్లారే జీవో ఇచ్చాం. ఆఫీసులన్నీ వచ్చేశాయి. బీఆర్ఎస్ పార్టీ ఢిల్లీకి గులాం కాదు. ఢిల్లీలో మాకు ఎవడూ బాస్ ఉండడు. తెలంగాణ ప్రజలే మాకు బాసులు. మమ్మల్ని ఎవరూ నిర్దేశిస్తారు..? మాకు ఆదేశం ఎవరు ఇస్తారు..? మీరే ప్రజలు ఇస్తరు. నేను ఆరో జు వచ్చాను. మీరు కోరారు. తెల్లారే మంత్రి హరీశ్‌రావు జీరో జారీ చేసి పంపించారు. ఈ రకంగా అన్ని పనులు కూడా ఉంటాయని కేసీఆర్ పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌దే మళ్ళీ అధికారం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. స్థానిక అడ్డరోడ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రోడ్ షోలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ... దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆసరా పెన్షన్లు, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, బీసీ, మైనార్టీ, దళిత బంధు వంటి ఎన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలందిస్తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామని, రైతుబంధు దండగని, వ్యవసాయానికి 3గంటల విద్యుత్ చాలని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని 24గంటల విద్యుత్ వద్దన్న కాంగ్రెస్ కావాలో ఉచితంగా రైతులకు 24గంటల విద్యుత్ అందిస్తున్న బీఆర్ఎస్ కావాలో ప్రజలే తెల్చాలన్నారు. కాంగ్రెస్ వస్తే సంక్షేమ పథకాలన్ని బంధ్ అవుతాయని వారిని నమ్మి మోసపోవద్దన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మంత్రిగా ఉత్తమ్‌కుమార్ రెడ్డి చేయలేని అభివృద్ధి పనులను మీ ఎమ్మెల్యే సైదిరెడ్డి 4సంవత్సరాల పాలన కాలంలో రూ.4వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారన్నారు. 1.750కోట్ల రూపాయలతో ముక్త్యాల బ్రాంచ్, నాగార్జున సాగర్ కాలువల ఆధునీకరణ పనులు, ఎత్తిపోతల నిర్మాణాలు, చెక్‌డాం నిర్మాణపనులు చేపట్టి సాగునీరు అందని పంట పొలాలకు నీరు అందించారన్నారు. గిరిజనులకు గిరిజన భవన్, మఠంపల్లి రైల్వేస్టేషన్‌కు సంతోసేవాలాల్ నామకరణం, తండాలను గ్రామపంచాయితీలుగా గుర్తింపు, గిరిజన పోడు రైతులకు పట్టాలందించామన్నారు. స్థానిక పరిశ్రమలలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మవద్దని బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాసోజు శంకరమ్మ, డా. గట్టు శ్రీకాంత్‌రెడ్డి, జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌దే అధికారం

గరిడేపల్లి, నవంబర్ 23 (మనంన్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎంపీ, హుజూర్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల పరిధిలోని కట్టవారిగూడెం, మంగాపురం, రాయినిగూడెం, కాల్వపల్లి, కీతవారిగూడెం, తాళ్లమల్కాపురం, రేగులగడ్డతండా, అప్పన్నపేట, గరిడేపల్లి, పాసుగోడు, గడ్డిపల్లి గ్రామాల్లో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటించారు. ప్రచారంలో పాల్గొన్న ప్రతి గ్రామంలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ప్రజలు ఘనస్వాగతం పలికి మహిళలు మంగళహారతులతో దీవించారు.ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన 6గ్యారంటీ హమీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కబ్జాలు, అక్రమాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ ఇవ్వాలన్నారు. బూత్‌ల వారిగా బీఆర్ఎస్ అవినీతి అక్రమాలను ప్రజలోకి తీసుకెళ్ళి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టే పథకాలను ప్రజలకు వివరించి హస్తం గుర్తుపై ఓటు వేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, గుండు రామాంజిగౌడ్, ప్రజాప్రతినిధులు, మండల ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణలో బహుజనుల జెండా ఎగరవేస్తాం..

పెద్దపల్లి, నవంబర్ 23 (మనం ప్రతినిధి): దేశంలో, రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సంపన్న వర్గాలకు చెందిన పార్టీలని ప్రజలను నిలువెత్తున దోచుకుంటున్నారని బహుజన్ సమాజ్‌పార్టీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయవతి ఆరోపించారు. గురువారం బీఎస్పీ పార్టీ ప్రచారంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర

బంగారు తెలంగాణ పేరిట కేసీఆర్ మోసం

- సామాజిక తెలంగాణ బీజేపితోనే సాధ్యం
- ప్రజల కోసం పరితపించే నాయకుడు రఘునందన్‌రావు
- రఘునందన్ గెలుపు నియోజకవర్గ అభివృద్ధికి మలుపు
- జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్

దుబ్బాక/చేగుంట, నవంబర్ 23, (మనం న్యూస్)ఫ అన్నివర్గాలకు సమన్యాయం కల్పించాల్సిన ప్రభుత్వం బంగారు తెలంగాణ పేరుతో సీఎం కేసీఆర్ యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేస్తున్నాడని జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఆరోపించారు. అవినీతి బీఆర్ఎస్ పాలనతో తెలంగాణకు ఒరిగేదేమీ లేదని, సామాజిక న్యాయం, సామాజిక స్పృహ కలిగిన బీజేపి పార్టీతోనే సామాజిక తెలంగాణ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గురువారం రోజున దుబ్బాక నియోజకవర్గ బీజేపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావుకు మద్దతుగా నియోజకవర్గ పరిధిలోని చేగుంటలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున యువకులు, మహిళలు వేలాదిగా తరలి వచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఏ ఆశయాలతో తెలంగాణ సాధించుకున్నామో ఆ ఆశయాలన్నీ నేడు బీఆర్ఎస్ పాలనలో పూర్తిగా అడుగంటిపోయాయని, అమరుల త్యాగాలకు విలువ లేకుండాపోయిందన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం దళితుడిని, బిసిని ముఖ్యమంత్రి చేస్తానన్న సీఎం కేసీఆర్ ఇంత వరకు హామీలు నెరవేర్చలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను ప్రశ్నిస్తూ మాధవనేని రఘునందన్‌రావు ప్రజల పక్షాప ప్రజా గొంతుకై నిలుస్తున్నాడని, ఇలాంటి నాయకుడు దొరకడం దుబ్బాక నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. రఘునందన్‌రావు రాజకీయవేత్తగానే కాకుండా వకీల్‌సాబ్‌గా కూడా ఎదుటి వారి గుండెల్లో గుబులు పుట్టించేలా తన్నడెన రీతిలో నిజాన్ని నిర్భయంగా వెల్లడిస్తూ, ప్రజలకు జరగాల్సిన న్యాయం కోసం పోరాడే వ్యక్తి అని కొనియాడారు. ఆంధ్రా నాకు కన్న తల్లి అయితే, తెలంగాణ నా పెంపుడు తల్లి అని, ఇక్కడ ప్రజల ప్రేమాభిమానాలు ఎన్నటికీ మర్చిపోలేనన్నారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే రఘునందన్‌రావు కోసమే తాను ఇక్కడిదాకా వచ్చానని, బీఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతి నాయకుల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోయి అభివృద్ధిని కోల్పోవద్దన్నారు. రఘునందన్‌రావు గెలుపు దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి మలుపు అవుతుందని, ఇప్పటికే మూడేళ్ల కాలంలో దుబ్బాకలో చాలా వరకు అభివృద్ధి చేసినట్లుగా తాను గుర్తించడం జరిగిందని, అలాంటి నాయకుడిని దుబ్బాక ప్రజలు చేజార్చుకోవద్దని, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మాయమాటలను తిప్పికొట్టాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుకు ఓటేసి రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు. అనంతరం బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉండి చేగుంట ప్రాంత విద్యార్థుల కోసం బీఆర్ఎస్ నాయకులు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలేని అసమర్థులన్నారు. కానీ తాను అధికారంలోకి రాగానే చేగుంటలో డిగ్రీ కళాశాల కోసం ప్రతిపాదనలు పంపితే కావాలనే మంత్రి హరీష్‌రావు ఆ ప్రతిపాదనను ఆపివేయించారని, ఇది నిజాం కాదా అని ప్రశ్నించారు. వారు చేయరు, చేయలేరు కానీ తాను చేసేదానికి అడ్డుపడి నేడు తానేమీ చేయలేదనడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రజలు నిజానిజాలు గ్రహించి బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పి బీజేపిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంగళరావు, మాజీ ఎంపిపి పాండు, మండల పార్టీ అధ్యక్షులు భూపాల్, నార్సింగి మండల పార్టీ అధ్యక్షులు బాల్‌రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ సుజాత, గొల్లపల్లి సర్పంచ్ ఎల్లారెడ్డి, రెడ్డిపల్లి ఎంపిటిసిలు శంభుని రవి, మహిళా మోర్చ అధ్యక్షురాలు లావణ్య, యువ మోర్చ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, బీజేపి నాయకులు నదీమ్ హసన్ అలీ, రఘువీరారావు, బాలచందర్, హరిశంకర్, బిక్షపతి, రతన్, గణేష్, మహేష్ , సాయిబాబా, సత్యపాల్ రెడ్డి, వేణుతోపాటు మహిళా నాయకురాలు సుధారెడ్డి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం అందిస్తాయి

మిరుదొడ్డి, నవంబర్ 23, (మనం న్యూస్): రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని వైస్ ఎంపిపి పోలీస్ రాజులు, కో ఆప్షన్ సభ్యులు హైమద్ అన్నారు. గురువారం మిరుదొడ్డి మండల పరిధిలోని అల్వాల గ్రామంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలో జరగని అభివృద్ధి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో దుబ్బాక నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు కేవలం వారి ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రజల్లో ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. బీజేపి, కాంగ్రెస్ నాయకుల మాయామటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్వాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో ఎగిరేది కాషాయ జెండాయే

- బీజేపి నాయకులు లింగాల సదానందరెడ్డి

మిరుదొడ్డి, నవంబర్ 23, (మనం న్యూస్): దుబ్బాకలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని బీజేపి నాయకులు లింగాల సదానందరెడ్డి అన్నారు. గురువారం మిరుదొడ్డి మండల కేంద్రంలో బీజేపి నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధిలో కుంటు పడిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయకుండా తూతూ మంత్రంగా అమలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు చెప్పే మాటలు ప్రజలు నమ్మవద్దన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు పుల్లూరి భరత్, బాలకిషన్, నవీన్‌తోపాటు తదితరులు ఉన్నారు.

డిపాజిట్‌ల కోసమే బీజేపి, కాంగ్రెస్‌ల ఆరాటం

- ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి
- బిఆర్ఎస్‌లో చేరిన ఆయా పార్టీల యువకులు

ములుగు, నవంబర్ 23, (మనం న్యూస్): బీజేపి, కాంగ్రెస్ నాయకులు కేవలం తమ డిపాజిట్ల కోసమే ఆరాటపడుతున్నారని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం ములుగు మండల పరిధిలోని బండ మైలారం గ్రామంలో సర్పంచ్ కృష్ణ ఆధ్వర్యంలో బీజేపి, కాంగ్రెస్ పార్టీల నుండి సుమారు 50 మంది యువకులు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు కేవలం వారి డిపాజిట్లు కాపాడుకోవడానికే ఆరాటపడుతాయని ఎద్దేవా చేశారు. గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులే బిఆర్ఎస్‌ను మరోసారి గెలిపిస్తాయని, హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ మరోసారి నిలుస్తారన్నారు. ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మభ్యపెడుతున్నారని, వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈనెల 30 తర్వాత వారి అడ్రస్ గల్లంతవ్వడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిలో అనిల్, మహేష్, నాగరాజు, రమేష్, ఆనంద్, నర్సింలు కుమార్, దేవేందర్, మల్లేష్, హనుమంత్, రాజు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తెరాస పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుండగులను తక్షణమే శిక్షించాలి

- పొన్నాలలో రాజీవ్ గాంధీ విగ్రహం ధ్వంసం
- త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు

సిద్దిపేట అర్బన్, నవంబర్ 23, (మనం న్యూస్): సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల దాబాల వద్ద ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ విగ్రహాన్నిధ్వంసం చేయడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ నాయకులు గంప మహేందర్, అత్తు ఇమామ్‌లు అన్నారు. సిద్దిపేటలో గురువారం రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, దీన్ని ఓర్వలేక కొందరు రాజీవ్‌గాంధీ విగ్రహాన్నిధ్వంసం చేయడం సరికాదన్నారు. ఎన్నికలు ఉన్నందున ఇలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకోబో తమన్నారు. పోలీసులు తక్షణమే దుండగులను గుర్తించి శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గయజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది

- సంస్కారం లేని వ్యక్తి మంత్రిగా ఉంటే అభివృద్ధి కాదు అధోపాతాళానికే
- కేసీఆర్‌ను గద్దె దించాల్సిన సమయం ఆసన్నమైంది
- బిఆర్ఎస్‌కు దోచుకోవడం తప్ప అభివృద్ధి చేయడం తెలియదు
- రఘునందన్‌రావును గెలిపించి బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి
- నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్

దౌల్తాబాద్, నవంబర్ 23, (మనం న్యూస్): ఒక బాధ్యత గల పదవిలో ఉండి ప్రజలచేత ఎన్నుకోబడిన నాయకుడిని పట్టుకొని ఇష్టం వచ్చినట్లుగా దుర్భాషలాడిన కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని, లేదంటే తిరిగి అమెరికా పంపుతామని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ హెచ్చరించారు. ఇటీవల దౌల్తాబాద్ మండలంలో ప్రచారానికి వచ్చిన కేటీఆర్ ఎమ్మెల్యే రఘునందన్‌రావు పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలు, దుర్భాషల పట్ల అరవింద్ కేటీఆర్‌పై ఘాటుగా స్పందిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రోజున దుబ్బాక బీజేపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావుకు మద్దతుగా దౌల్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోకు నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ హాజరై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత సంస్కారం లేని వ్యక్తిని మంత్రిగా కూర్చుండబెడితే అభివృద్ధి జరగడం కాదుకదా రాష్ట్రం పూర్తిగా అధోగతిపాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్ తోపాటు కేసీఆర్ కుటుంబంలో ఎవరికీ ఇతరుల పట్ల సంస్కారం, గౌరవం, కనీస మర్యాద ఇవ్వాలన్న ఇంగిత జ్ఞానం కూడా లేదని, అలాంటి వారు రాష్ట్రాన్ని పాలిస్తూ అప్పుల రాష్ట్రంగా మార్చివేసి ప్రజలను అమాయకులను చేసి ఆటబొమ్మల్లా ఆడుకుంటున్నారన్నారు. కేటీఆర్ ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలని, లేనిపక్షంలో ఏ అధికారాన్నైతే చూసుకొని కేటీఆర్ ఎగురుతున్నాడో అదే అధికారాన్ని ప్రజలు తొలగించి తిరిగి అమెరికా పంపే రోజులు వస్తాయని హెచ్చరించారు. కారు గుర్తు బిఆర్ఎస్, చేతి గుర్తు కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒక్కటేనని, రెండు పార్టీలకు ఈ సారి దుబ్బాక ప్రజలు కోలుకోలేని రీతిలో కమలం పువ్వు గుర్తుకుఓటేసి రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఏర్పాటు నుండి నేటి వరకు కేసీఆర్ అబద్ధాలు చెప్పుకుంటూనే బతుకుతున్నాడని, వారి అబద్ధాల మేడలకు ఇక రోజులు దగ్గరపడ్డాయని, కేసీఆర్‌ను ప్రజలంతా త్వరగా ఇంటికి సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా నేడు కేవలం మూడేళ్లపాటు అధికారంలో ఉండి రఘునందన్‌రావు చేసిన అభివృద్ధిని గురించి మాట్లాడకుండా ఏం చేశాడని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. పదేళ్లలో చేయలేని చేతకాని దద్దమ్మలు మరోసారి అధికారమిస్తే ఏ విధంగా అభివృద్ధి చేస్తారని ఆయన ప్రశ్నించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కేసీఆర్ కుటుంబం పూర్తిగా దోచుకుంటుందని, తెలంగాణ వచ్చిన కొత్తలో ఉన్న కేసీఆర్ కుటుంబ పరిస్థితి, నేటి కుటుంబ పరిస్థితిని ప్రజలు ఒక్కసారి గమనించాలన్నారు. బిఆర్ఎస్‌కు దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజా సంక్షేమం పట్టదని ఎద్దేవా చేశారు. అలాంటి బిఆర్ఎస్‌ను అసెంబ్లీలో ప్రశ్నల వర్షంతో తన కంఠంతో ఉరుములు మెరుపుల శబ్దాల మాదిరిగా భయపెట్టించే ప్రశ్నించే గొంతుక అయిన రఘునందన్‌రావును దుబ్బాక నియోజకవర్గ ప్రజలు మరోసారి గెలిపించి ఐదేళ్ల పాటు అవకాశం కల్పిస్తే, సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల తరహాలో దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కావున ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గ ప్రజలంతా తమ విలువైన ఓటు హక్కును కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బావబామ్మర్థులను ఇంటికి సాగనంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోతురాజు కిషన్, మాజీ ఎంపిపి మంగమ్మ రామస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షులు గడ్డమీద స్వామి, సర్పంచ్‌లు సుఖేందర్‌రెడ్డి, లావణ్య నరసింహారెడ్డి, కేతకనకరాజు, భూపాల్‌రెడ్డి, రామస్వామి గౌడ్, సత్యనారాయణ గౌడ్, రమేష్, లక్ష్మణ్, గణేష్, రమేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు కాంగ్రెస్ చేసింది శూన్యం

- కేసీఆర్‌తోనే ముస్లిం, మైనార్టీల అభివృద్ధి
- ఆలోచించి ఓటు వేయాలి
- హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్, ఎమ్మెల్యేగా వొడితల
- రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ

హుస్నాబాద్,నవంబర్ 23, (మనం న్యూస్): 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ముస్లింల అభ్యున్నతికి చేసిందేమీ లేదని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ముస్లిం, మైనార్టీల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా హోం మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్, బిజేపి ముస్లింలను ఏనాడు పట్టించుకోలేదన్నారు. ముస్లింలు అంటే ఓల్డ్ సిటీ అని, అల్లర్ల కేరాఫ్ అని ముద్ర వేశారన్నారు. వారికి ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. ఒకప్పుడు ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా పని చేసిన రేవంత్‌రెడ్డి టీడీపీలో చేరి, ఆనంతరం కాంగ్రెస్ టిపిసిసి అధ్యక్షుడిగా కొనసాగడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్‌లో ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు పాటిస్తున్న రేవంత్‌రెడ్డి ముస్లింల సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎలా పని చేస్తాడని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలించిన 50 ఏండ్ల పాలనలో ముస్లింలకు డిప్యూటీ సీఎం పదవి కూడా ఇవ్వలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంగ్రెస్ పాలనలో ముస్లిం పిల్లలు హోటల్స్‌లో చాయకప్పులు కడిగేవాళ్లు అని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. సీఎం కేసీఆర్ ముస్లిం, మైనార్టీల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. 204 మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేసి జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేశారన్నారు. ఇప్పుడు డిగ్రీ కళాశాలలుగా మార్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. మైనార్టీ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు వైద్యవిద్య, ఇంజనీరింగ్ అభ్యసిస్తున్నారన్నారు. ముస్లిం, మైనార్టీల విద్యార్థులకు విదేశీ విద్య కోసం రూ.20 లక్షలు అందిస్తున్నారని ఆయన గుర్తు చేసారు. ఎంతో మంది మైనార్టీ బిడ్డలువ విదేశాల్లో చదువుతున్నారని ఆయన తెలిపారు. రంజాన్ కానుకగా దుస్తులు, షాదీ ముబారక్‌కు రూ.లక్షా 16 వేలు అందిస్తున్న ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ కలిసిన ప్రతిసారి మైనార్టీలకు నిధుల కొరత ఉందా?ఏమైనా సమస్యలున్నాయా? మరిన్ని నిధులు కేటాయించాలా ? అని తనను అడుగుతుంటారని ఆయన గుర్తు చేసారు. ముస్లింల ప్రార్థన మందిరాలకు ప్రత్యేక నిధులు కేటాయించారని, ఇమామ్‌లకు గౌరవ వేతనం ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు రాగానే మన జాతిని దెబ్బతీసే విషపూరిత మాటలతో రెచ్చగొట్టే పార్టీలు వస్తుంటాయని, ఆలోచించి ఓటు వేయాలని ఆయన కోరారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కెప్టెన్ కుటుంబాన్ని ఆదరించాలన్నారు. రాష్ట్రంలో హ్యాట్రిక్ సీఎం కేసీఆర్‌ను, హుస్నాబాద్‌లో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా వొడితల సతీశ్‌కుమార్‌కు ఓటు వేసి గెలిపియ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, ఎంపీపి లకావత్ మానస, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజిని, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్, ముస్లిం సోదరులు, సోదరీమణులు, మైనార్టీ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

ఈటలకు అండగా ముదిరాజ్‌లు

- కలిసికట్టుగా ఉండి ఈటల గెలుపునకు కృషి చేస్తాం
- బీజేపి జిల్లా మోర్చ కార్యదర్శి మన్నె శ్రీనివాస్ ముదిరాజ్

ములుగు, నవంబర్ 23, (మనం న్యూస్): కొందరు స్వార్థ ప్రయోజనాల కోసమే ముదిరాజ్‌లను విడదీయాలని కుట్రలు చేస్తున్నారని, ముదిరాజ్‌లంతా ఈటల రాజేందర్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని బీజేపి జిల్లా మోర్చ కార్యదర్శి మన్నె శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. గురువారం ములుగు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులంతా కలిసి గజ్వేల్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతు పలుకుతున్నారన్నారు. కొంతమంది తెరాస పార్టీ ముదిరాజ్ నాయకులు ముదిరాజ్ సంఘంలో ఉండి ముదిరాజ్ బిడ్డను విమర్శించడం సరికాదన్నారు. మన వర్గానికి చెందిన వ్యక్తి నాయకుడిగా నిలిస్తే మన సామాజిక వర్గంతోపాటు సాటి వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. పక్షపాత ధోరణి వదిలి సామాజిక న్యాయం కోసం బిసి బిడ్డ అయిన ఈటల రాజేందర్ గెలుపు కోసం అంతా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ముదిరాజ్ కులస్తులంతా కలిసి గజ్వేల్‌లో ఈటల రాజేందర్ గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అన్నబోయిన యాదగిరి, సాయికిరణ్, కొండు నర్సింలు, కొత్తూరు మల్లేష్, ముత్యాలు, కరుణాకర్, శ్రీకాంత్, కాశమైన శ్రీనివాస్, కొత్తూరు వినోద్, జి. నర్సింలు, భాను ప్రసాద్, మల్లేష్, లక్ష్మి నర్సింలు, చంద్రయ్య, గణేష యాదగిరి, రమేష్, శ్రీను, సురేష్, సంజీవులు, రాము, శంకు, వెంకటేష్, కరుణాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేను ఎవరికీ అమ్ముడు పోలేదు

- వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పసుపునీళ్ల స్నానం, ప్రమాణం
- సిద్దిపేట బీజేపి అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్, నవంబర్ 23, (మనం న్యూస్): కొందరు కావాలనే అధికార పార్టీకి నేను అమ్ముడు పోయానని దుష్ప్రచారం చేస్తున్నారని, తాను ఎవరికీ అమ్ముడు పోలేదని సిద్దిపేట బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పసుపు నీళ్లతో స్నానం చేసి తాను ఎవరికీ అమ్ముడు పోలేదని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా సవాల్‌కు కట్టుబడి నేను ఆలయంలో ప్రమాణం చేశానని తనపై ఇప్పటికైనా దుష్ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. నేను డబ్బులకు అమ్ముడు పోయే వ్యక్తిని కాదని ఆత్మాభిమానం కల వ్యక్తిని అన్నారు. నాకు హరీష్‌రావు డబ్బులు ఇవ్వలేదని, నేను ఎవరికీ బినామీ కాదని స్పష్టం చేశారు. నాపై ఎన్నో అక్రమ కేసులు నమోదు చేసినా భయపడలేదని, ప్రజల కోసం నిరంతరం పోరాడుతూనే ఉన్నానన్నారు. తన చివరి శ్వాస వరకు బీజేపిలోనే ఉంటానని, తాను తనువు చాలించినా తనపైన బీజేపి జెండానే ఉంటుందని భావోద్వేగానికి గురయ్యారు. బిఆర్ఎస్‌కు ఓటమి భయం మొదలైందని, అందుకే కావాలని నాపై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తాను పేదవాడినని, నాకు ఎలాంటి ఆస్తులు లేవన్నారు. నియోజకవర్గ ప్రజలు ఈ సారి బీజేపికి ఓటు వేసి ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు బాసంగారి వెంకట్, కోడూరు నరేష్, గోనె మార్కండేయులు, అంబటిపల్లి శ్రీనివాస్, రాజిరెడ్డి, యాదగిరి, నవీన్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

ఈ ఎన్నికలు మన తలరాతలను మార్చే ఎన్నికలు

- ఈ మాఫియ కుటుంబాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉంది
- వరంగల్ పశ్చిమలో ఎమ్మెల్యే ఏ ఒక్కరికైన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చాడ ? కార్నర్ మీటింగ్ లో స్టార్ క్యాంపెయినర్ విజయశాంతి

హనుమకొండ, నవంబర్ 23, మనం న్యూస్ : ప్రజాదీవన యాత్ర హన్మకొండ 6 వ డివిజన్ ఔలో జిల్లా లైబ్రరీ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ ఇల్లు (బొక్కల గడ్డ) నుండి ప్రారంభమై గొల్లవాడ, పత్తర్ ఫోడ్ గల్లి, పద్మశాలివాడ, ముదిరాజ్ వాడ, సయ్యద్ ముస్లిం గల్లి, ఖురేషి గల్లి, గోపి కృష్ణ అపార్ట్మెంట్స్ కిషన్‌పుర వద్ద ముగిసింది. పాద యాత్ర అనంతరం సాబీర్ టెల్ సర్కిల్ వద్ద వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మద్దతుగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో విజయశాంతి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఎప్పుడైనా వరదలు వచ్చాయా ? ఎమ్మెల్యే, ఎమ్మెల్యే అనుచరుల భూఆక్రమణల వల్లనే ఈరోజు వరదలు వచ్చాయి. వరదలు వచ్చినప్పుడు ఆర్థికంగా నష్టపోయిన బాధితులను కనీసం పరామర్శించాడా ? ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోని ఎమ్మెల్యే మనకు అవసరమా ? కేసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్ళు అయింది ఈ పదేల్లల్లో అందినకాడికి దోచుకుతిన్నాడు, ఈ పదేల్లల్లో మీరు ఎన్నో కష్ట నష్టాలు అనుభవించారు, చెరువులు ధరణి పేరుతో భూకబ్జాలు, పోడు భూములు, విచ్చల విడిగా బెల్ట్ షాప్ లకు పర్మిషన్ లు, డ్వాక్రా మహిళల డబ్బుల్లో ప్రాజెక్ట్ లలలో నాసిరకం పనులతో వేల కోట్ల రూపాయలు దోచుకతిన్నాడు. కేసిఆర్ పెట్టిన ప్రతి సంక్షేమ పథకంలోనూ కేసిఆర్ కు కమీషన్‌లే. కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరు మీద వేల కోట్లు దోచుకున్నాడు కేసిఆర్ ఈ ప్రాజెక్టు వల్ల ఇక్కడ ఎవరూ లబ్ధి పొందలేదు. ఈ ప్రాజెక్టు కేసీఆర్‌కు, ఆయన కుటుంబానికి ఏటీఎం లా మారిపోయింది. ఇక కూతురు వస్తే లిక్కర్ స్కామ్ లో వేల కోట్ల స్కామ్ సూత్రధారి అయిన కవితను అరెస్ట్ చేయకుండా పాత్ర దారులను అరెస్ట్ చేసి చేతులు దులుపుకున్నారు. అమరుల ఆశయాలను తుంగలో తొక్కి అధికారాన్ని అడ్డుపెట్టుకొని కమీషన్ల రూపంలో అక్రమంగా కోట్లాది రూపాయలు కూడబెట్టిండు, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ రెండు ఒకటే ఈ రెండు ఒక ధాను ముక్కలే. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణాలో అభివద్ధి అంత ఒక కేసిఆర్ కుటుంబానికే పరిమితమైంది, నీళ్ళు, నిధులు, నియమాకాలంటూ అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తిగా విస్మరించింది, బిఆర్ఎస్ అవినీతి పాలనను అంతమొందించాలి, కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఎత్తిపోసిన నీళ్లను వధాగా గోదావరిలకు వదిలాడు తప్ప ఒక ఎకరానికి కూడా నీళ్లు అందించలేదు, తెలంగాణ ప్రజల నుంచిలక్ష కోట్లు దోచుకున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఇక్కడ ఎవరూ లబ్ధి పొందలేదు. ఈ ప్రాజెక్టు కేసీఆర్‌కు, ఆయన కుటుంబానికి ఏటీఎంలా మారిపోయింది.అందుకే కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆర్ గ్యారంటి స్కీం లను మహాలక్ష్మి, రైతు భరోసా, గహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత లాంటి సంక్షేమ పతకాలను ఒక నెలలోపే అమలు చేస్తాం. ఏ ఆకాంక్షల కోసం అయితే మనం తెలంగాణా రాష్ట్రము కోసం కొట్లాడినమో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సహాకరమవుతుంది. తెలంగాణా రాష్ట్రము ఏర్పడ్డాక అవి నెరవేర లేదు. కాబట్టి ణా రాష్ట్రము ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి, ఇక్కడ వంగల్ పశ్చిమ కాంగ్రెస్ పార్టీ నాయిని రాజేందర్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటేసి గెలిపిస్తేనే మన కళలు సాకారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రంలో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తం రావు దాల్వి, వరంగల్ వెస్ట్ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, టిపిసిసి ఉపాధ్యక్షురాలు బి శోభారాణి, డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లుతోట వెంకన్న,, పోతుల శ్రీమాన్, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, డివిజన్ అధ్యక్షులు ఏ శివాజీ, తక్కలపల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటించాలి

- పాలకుర్తి రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్

పాలకుర్తి, నవంబర్ 23, మనం న్యూస్ : ఎమ్మెల్యేగా పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటించాలని పాలకుర్తి నియోజకవర్గ ఎన్నికల అధికారి రోహిత్ సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అభ్యర్థులు ప్రచార రథాలను తిప్పడంలో సమయ పాలన పాటించాలని, సభలు, సమావేశాలు ఎన్నికల నియమావళికి లోబడి నిర్వహించాలని లేని యెడల ఎన్నికల ప్రవర్తనా నియమావళి కింద కేసులు నమోదు చేస్తామని అన్నారు. నియోజకవర్గంలోని 294 పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన (ఈవీఎం) ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ సాంకేతిక ప్రక్రియను వేగవంతం చేశామని రోహిత్ సింగ్ తెలిపారు. 36 మంది సెక్టార్ అదికారుల పర్యావరణలో ఈవిఎం ల సాంకేతిక ప్రక్రియ కొనసాగుతుందని పోటీలో ఉన్న అభ్యర్థుల బ్యాలెట్ పేపర్ పొందుపరిచే ప్రక్రియ పూర్తయినదని తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థుల సమక్ష నిర్వహించామని అభ్యంతరాలు లేవని తెలిపారు. మాక్ పోలింగ్ నిర్వహించామని తెలిపారు. ఈ నెల 24, 25 తేదీలలో ఓపిఓలో శిక్షణ కార్యక్రమం ఉంటుదని 29 వ తేదీ రాత్రి వరకు ఎన్నికల సామాగ్రి,ఈవిఎం లను పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. 30 వ తేదీ ఉదయం 5:30 గంటల కు పోలింగ్ కేంద్రాలలో మాక్ పోలింగ్ నిర్వహించి 7:00 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఓటింగ్ ముగిసిన తర్వాత ఈవిఎం లను ఇంటర్మీడియట్ స్ట్రాంగ్ రూములలో భద్రపరిచి ఒకటవ తేదీన జిల్లాకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ కొనసాగుతోందని తెలిపారు. వద్ధులకు, వికలాంగులకు ఇంటి దగ్గరనే ఓటువేసే సదుపాయం కల్పించామని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వికలాంగులు, వద్ధులు ఇంటి దగ్గరకు వచ్చిన పోలింగ్ సిబ్బంది వద్దనే ఓటు హక్కు వినియోగించుకోవాలని లేని యెడల ఓటు రద్దవుతుందని, వారు పోలింగ్ కేంద్రాలలో ఓటు వేసే అవకాశం కోల్పోతారని తెలిపారు. ఈ సమావేశంలో మండల తహశీల్దార్ వెంకటేశం, సిబ్బంది పాల్గొన్నారు.

పల్లా గెలుపునకు సిద్ధుల గుట్టకు కాలినడక

బచ్చన్నపేట, నవంబర్ 23, మనం న్యూస్ : కేసీఆర్ సూచించిన జనగామ నియోజకవర్గ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి బారి మెజారిటీ తో గెలవాలని బచ్చన్నపేట మండలంలోని కొన్ని గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కరుడుగట్టిన కార్యకర్తలు కొడవటూరు సిద్ధేశ్వర స్వామి గుడికి కాలినడకతో వెళ్లి ఆ దేవుణ్ణి ఆరాధించారు. గురువారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పురపు సిద్ధారెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో 50 మందికి పైగా వెళ్లి పల్లా గెలుపుతో పాటు కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి గాచూడాలనే మా కోరికను పూజలు నిర్వహించామని తెలిపారు. పాదయాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు వేముల లక్ష్మణ్ గౌడ్, రామాంజ నేయులు, సిద్దిరాములు, శివకుమార్, క్రాంతి, సంపత్, శ్రీనివాస్, శివ కుమార్, ఆగయ్య, మల్లారెడ్డి, ఉమెంతల మహిపాల్ రెడ్డి, రమేష్ రెడ్డి, రంజిత, శ్రీకాంత్, రాకేష్, సురేష్, రఘుపతి, రామ చెంద్రయ్య, ప్రభాకర్, కష్టారెడ్డి, లింగారెడ్డి, కష్ణ,భరత్ కుమార్, భిక్షపతి, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

- ఆరు గ్యారెంటీ పథకాలకు శ్రీకారం చుట్టడమే తరువాయి
- త్వరితగతిన గ్రామాల సమస్యల పరిష్కారం : సింగపురం ఇందిర
- చిల్పూర్ మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి ఇందిర గడపగడపకు ప్రచారం

చిల్పూర్, నవంబర్ 23, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ఆరు గ్యారెంటీ పథకాలకు శ్రీకారం చుట్టడమే తరువాయని స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆమెకు చిన్న పెండ్యాల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇందిరా మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇకముందు అలాంటి ఇబ్బందులు ఎదుర్కొనే ఓపిక తమకు లేదని, అందుకే కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టబోతున్నామని ప్రజలే బహాటంగా అంటున్నారని ఆమె అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఆమె ఆరోపించారు. ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు అనేక సమస్యలను తన దష్టికి తీసుకు వస్తున్నట్లు ఆమె అన్నారు. చిన్న పెండ్యాల గ్రామంలో సరైన అంతర్గత రోడ్లు లేవని, సిసి రోడ్లు సరిగా లేవని, చిన్న పెండ్యాల నుండి పెద్ద పెండ్యాలకి వెళ్లే మధ్యలో వాగుపై వంతెన నిర్మాణం కావాలని స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఎన్ని మార్లు విన్నవించిన కనీసం పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఇందిర దష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఇందిర కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ప్రతి సమస్యను తీర్చుతానని హామీ ఇచ్చారు. గ్రామాలలో సరైన రోడ్డు లేక బిఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన రెండు పడకల గదుల నిర్మాణం ఇప్పటికి జరగలేదని, అంతేగాక ఆయా గ్రామాలలో అనేక సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. గ్రామాలలో విద్యా, వైద్య, రవాణా సౌకర్యాల వంటివి కనీసం ఎందుకు కనిపించడం లేదని ఆమె ప్రశ్నించారు. కెసిఆర్ పాలనలో పది సంవత్సరాలు మాయమాటలతో కాలయాపన చేశారు తప్ప కనీసం ప్రజలకు సంబంధించిన సమస్యను ఏ ఒక్కటి కూడా పరిష్కరించిన పాపాన పోలేదని ఆమె దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీ పథకాలను తక్షణమే అమలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని ఆమె అన్నారు. ఎన్నికల ముందు రైతు రుణమాఫీ ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటివరకు ఎంతమంది రైతులకు రుణమాఫీ చేశాడని సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. స్టేషన్ గన్పూర్ నియోజకవర్గ కేంద్రం లో ఇప్పటివరకు కనీసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేదని తద్వారా నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి డిగ్రీ చదవడానికి ఆర్థికపరంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులు ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని ఆమె స్పష్టం చేశారు. ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపిస్తే రానున్న ఐదు సంవత్సరాలు నేను మీకోసం సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గడ్డమీద సురేష్, మామిడాల ఆదిరెడ్డి, ఇల్లందుల యాదగిరి, తాళ్లపల్లి ఎల్‌పిసి బుచ్చయ్య ,తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, బంగ్లా సమ్మయ్య, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

సింగపురం ఇందిరకు డప్పు వాయిద్యాలతో ఘనస్వాగతం

చిల్పూర్, నవంబర్ 23, మనం న్యూస్ : చిల్పూర్ మండల పరిధిలోని చిన్న పెండ్యాల గ్రామంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర కి డప్పు వాయిద్యాలతో గ్రామ ప్రజలు భారీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం లేదు, చిన్న పెండ్యాల నుండి పెద్ద పెండ్యాల కావాల్సినటువంటి ఫ్లైఓవర్ నిర్మాణం గురించి స్థానిక ఎమ్మెల్యేకి, ఎమ్మెల్సీ కి ఎన్ని వినతి పత్రాలు సమర్పించినా దానిపై ఇంతవరకు ఎలాంటి ఉత్తర్వులు జారీ కాలేదు, డబుల్ బెడ్రూం ఇల్లు కట్టేయలేదు, రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఊరు మధ్యలో ఉన్నటువంటి వైన్ షాపును ఊరవతల పెట్టాలని తద్వారా రాత్రి 7 దాటిన తర్వాత బయంకరమైనటువంటి పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు గ్రామ ప్రజలకు అందరికీ ధన్యవాదాలు ఈ పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో పేద మధ్య తరగతి ప్రజలకు చేసింది ఏమీ లేదు కేవలం బడా నాయకులకు, భూస్వాములకు, పెత్తందారులకు మధ్య భక్తులకే పట్టం కట్టింది ఈ కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ద్వారా ఏ క్రమంలో ఎకరాలు రైతులకు మిగిలేది ఏమీ లేదు వందల ఎకరాలు ఉన్నటువంటి భూసాములు మళ్లీ వంద ఎకరాలు భూమిని కొనుగోలు చేస్తున్నారు కానీ ఎకరం రెండు ఏకురాల రైతులు ఇప్పటివరకు కూడా ఒక ఎకరం కూడా దాఖలు లేవు. గ్రామాలలో విద్యా వైద్యాన్ని దూరం చేసి మద్యాన్ని అలవాటు చేసిన ఘనత కేసిఆర్కే దక్కుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ గ్రామ సమస్యలను తప్పకుండా నిర్వహిస్తానని కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీ పథకాలను కూడా అమలు చేస్తామని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షుడు, మండల ముఖ్య నాయకులు, 'లు సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్ళు, గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ శాఖ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధ్యక్షునిగా కడారి ఆదాం

భీమదేవరపల్లి, నవంబర్ 23, మనం న్యూస్ : భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్‌లో గురువారం రోజున ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ సంఘ అధ్యక్షులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి అధ్యక్షతన ఎం సునిల్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సహాయ ఎన్నికల అధికారిగా సంఘ ఉపాధ్యక్ష పదవికి ఎన్నిక జరుపగా కడారి ఆదాం ముత్తారం ఉపాధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు కూన కనుకయ్య, మారుపాటి జయపాల్ రెడ్డి, కంకల భాగ్య, కంది రవీందర్ రెడ్డి, అంబాల రాములు, బేల క నుకమ్మ, గజ్జి వీరయ్య, ఈర్ల మూగయ్య, బొల్లపెల్లి వీరన్న, కర్రె మహేం దర్, మండ శ్రీనివాస్, గుగులోతు బాషు, చెవ్వల్ల బుచ్చయ్య, సంఘ జనరల్ మేనేజర్ ఎం రాం రెడ్డి పాల్గొనడం జరిగినది.

మృతుని కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం

- అందించిన బిజెపి అభ్యర్థి ఆరుట్ల దశమంత రెడ్డి

నర్మెట్ట, నవంబర్ 23, మనం న్యూస్ : మండలంలోని రామచంద్ర తండాకు చెందిన బిజెపి గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి భూక్య సాయికుమార్ తండ్రి భూక్య గేమియా చికిత్స పొందుతూ గురువారం మతిచెందగా విషయం తెలుసుకున్న బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ధారావత్ రాజు నాయక్ బిజెపి అభ్యర్థి దశమంత రెడ్డి సోదరుడు ఆరుట్ల లోకమంతా రెడ్డి మతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి ఏ ఆపద వచ్చిన అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధారావత్ వినోద్ జహంగీర్ పోలు రాజు మాలోత్ నగేష్ నరేష్ పాతూరు నారాయణరెడ్డి అశోక్ అనిల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మా అమ్మను ఆశీర్వదించి గెలిపించండి

- కాంగ్రెస్ అభ్యర్థి ఇందిర గెలుపుకోసం కుమార్తెలు బైక్ ర్యాలీ
- భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు

లింగాల ఘనపురం, నవంబర్ 23, మనం న్యూస్ : కాంగ్రెస్ అభ్యర్థి మా అమ్మ ఇందిర ను అందరించి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గేలిపించాలని అభ్యర్థి కుమార్తెలు సింగపురం అలేఖ్య, అర్పిత ప్రజలను కోరారు గురువారం మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర కూతుర్లు అలేఖ్య, ఆర్పిత హాజరై ర్యాలీని ప్రారంభించారు అంతరం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను పదేళ్లయినా అమలు చేయలేదన్నారు, ప్రజలు నమ్మి తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ చేతిలో పెడితే అప్పుల పాలు చేశాడన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటును బడుగు బలహీన వర్గాలకు చేయూతను అందించే కాంగ్రెస్ పార్టీకి వేయాలన్నారు, ప్రజాసేవ చేయడానికి వచ్చిన ఇందిర ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి నరసింహులు (శివకుమార్), రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దిలీప్ రెడ్డి, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు బస్వాగాని అనిల్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంపత్, జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, మండల కోర్డినేటర్ బి సదానందం, భీమరాజు, ప్రచారకార్యదర్శి నీలం మోహన్, నాగరాజు, పసునూరు ఉపేందర్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు

బిఆర్ఎస్ కార్యకర్తల ఎన్నికల ప్రచారం

వాజేడు, నవంబర్ 23, మనం న్యూస్ : భద్రాచలం నియోజకవర్గం వాజేడు మండల పరిధిలోగల మొరుమూరు గ్రామపంచాయతీలో కొప్పుసూరు గ్రామంలో గురువారం బిఆర్ఎస్ కార్యకర్తలు సమావేశమై తమ అభ్యర్థి అయిన తెల్ల వెంకటరావు ను కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలతో సమావేశమై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూసం నరేష్ కుమార్, బత్తుల శ్రీనివాసరావు, పాయం శంకర్ దయాల్, గొరారపు కోటేశ్వర రావు, కుర్సం రాంబాబు, గారాపు అనిల్ కుమార్, గారపు సారయ్య అచ్యుతరావు, రాజబాబు, రమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

విశ్వకర్మ పరిషత్ మండల అధ్యక్షులుగా కిషోర్

చిగురుమా మిడి, నవంబర్ 23, (మనం న్యూస్): అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ చిగురుమామిడి మండల అధ్యక్షులుగా బీచుపల్లి గ్రామానికి చెందిన కూరెళ్ల కిషోర్‌ను నియమించినట్లు విశ్వకర్మ రాష్ట్ర సంఘం అధ్యక్షులు శివుపల్లి రాజేశం, జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణలు ప్రకటించారు. ఈ నియమాకాన్ని అనుసరించి కూరెళ్ళ కిషోర్ తమ బాధ్యతలను నిర్వహించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా సంఘం సలహాలు, సూచనల మేరకు అనుదినం సంఘ పరిరక్షణ కోసం సంఘం అభివృద్ధి, ప్రయోజనాల కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. నా ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

బహుజనులే నా బలగం-వారి ఆశీర్వాదమే ఏనుగంత బలం

- నీలిజెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రజల్లోకి
- స్థానికురాలిగా ప్రజలు అక్కున చేర్చుకుంటారనే ధీమా
- చాపకింద నీరులా ఇద్దరు ధీటైన నాయకుల మధ్య బరిలో
- కోడంగల్‌ను ఇప్పటి వరకు ఉన్నత కుటుంబాలే పాలించాయి
- పేదల బ్రతుకులు మారలేదు
- గెలుపు తథ్యం అంటున్న బిఎస్పీ అభ్యర్థి నర్మదా కిష్టప్ప

కోడంగల్ నవంబర్ 23 (మనం న్యూస్): కోడంగల్‌లో అసెంబ్లీ ఎన్నికల జోరు రోజు రోజుకు మలుపులు తిరుగుతోంది...బరిలో నిలిచిన 13 మంది అభ్యర్థులు ఎవరికి వారుగా తమ రాజకీయ చతురతను చాటుకునేలా వారివారి ప్రయత్నాలు చేస్తున్నారు.... గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకెళ్తున్నారు.... బహుజన సమాజ్ పార్టీ తరపున బరిలో నిలిచిన స్థానికురాలు కుర్వ నర్మదా కిష్టప్ప ప్రత్యర్థులకు ధీటుగా ప్రచారం కొనసాగిస్తున్నారు...కోడంగల్ లో బహుజన జెండా (నీలి జండా) ఎగురవేయడమే లక్ష్యం అంటూ తన కార్యాచరణ రూపొందించుకుని ప్రజల్లోకి వెళ్తుంది.... బరిలో నిలిచిన 12 మంది పురుషులు కాగా తానొక్కతే మహిళా కావడం ప్రత్యేకాంశం.ఉన్నత విద్యలభ్యసించిన నర్మదా కిష్టప్ప మారుమూల గ్రామ నివాసి.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అందులో రాజ్యాధికారం సాధించడం కూడా మహిళల హక్కుగా భావించి, రాజకీయ రంగంలో ప్రవేశించినట్లు తాను పేర్కొంటుంది. కోడంగల్లో బహుజన కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయి. అందులో బిసి ల ఓట్లే అధికంగా ఉన్నాయి.బిసిల ఓట్లు అధికంగా ఉన్నాయనీ, తాను బిసి బిడ్డననీ, ఆడబిడ్డగా కోడంగల్ ప్రజలు తనను ఆదరిస్తారని, తప్పకుండా తనను గెలోపిస్తారనే నమ్మకంతో ప్రజల్లోకి వెళ్తుంది.. కోడంగల్ నియోజకవర్గ వర్గ బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె నియోజకవర్గ పరిధిలోని దాదాపుగా అన్ని గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు.ప్రతి గ్రామంలో, బిఎస్పీ కమిటీలు వేయడం, మండల కమిటీ లు వేయడంతో పాటు బహుజన జెండా ఆవశ్యకతను ప్రజలకు బలంగా వినిపించారు. కోడంగల్‌లో బహుజన వాదాన్ని వినిపించిన అనేకమందిలో ఈమె ఒకరిగా నిలిచారు.అతితక్కువ కాలంలోనే అందరికీ దగ్గరై, బిఎస్పీ బలోపేతానికి కృషిచేశారు.ఎన్నికల కంటే ముందు ఇంటికి బిఎస్పీ-గడప గడపకు ఆర్ఎస్పీ నినాదం తో ప్రతిగడపను తాకారు. బిఎస్పీ రాష్ట్ర చీఫ్ డా'ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అండదండలు, కోడంగల్ ప్రజల ఆశీర్వాదాలు తనను గెలుపు దిశగా తీసుకెళ్తున్నాయనీ ధీమా వ్యక్తంచేస్తున్నారు. కోడంగల్ లో బహుజన బిడ్డలు అధికంగా ఉన్నారనీ, సహుజన బిడ్డలే తన బలగం అని, బహుజన బిడ్డల ఆశీర్వాదమే తనకు ఏనుగంత బలాన్ని ఇస్తుందనీ, ఈనెల30న జరిగే ఎన్నికల్లో బహుజన ప్రజలందరూ ఏనుగు గుర్తు పై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు.గ్రామాల్లో బిఎస్పీ నినాదం, ఆర్ ఎస్పీ అభిమానం బలంగా ఉందని తప్పకుండా విజయం సాధిస్తాననీ ధీమా వ్యక్తం చేస్తున్నారు.కోడంగల్ లో స్థానికులకే అధికారం దక్కాలనీ, కోడంగల్ లో మహిళా నాయకత్వం పెంపొందాలనీ, మహిళా చేతికి అధికారం అందివ్వాలనీ ఆమె ప్రజలను కోరుతున్నారు.కోడంగల్ ను ఇప్పటి వరకు ఉన్నత కుటుంబాలే పాలించాయనీ, పేదల బ్రతుకులు మారలేదనీ, కేవలం ప్రభుత్వాలు,అధికార రాజకీయ జెండా లు మాత్రమే మారాయనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బడుగు బలహీన వర్గాలకు పాలన పగ్గాలు అందినప్పుడే పేదల బ్రతుకులు మారతాయనీ, పేదల బ్రతుకులు మార్చడానికే తాను బరిలో నిలిచినట్లు పేర్కొంటున్నారు. తాను బడుగు బలహీన వర్గానికి చెందిన బిడ్డననీ, తనకు పేద ప్రజల బాధలు తెలుసని, పేదరిక నిర్మూలన జరగాలంటే కోడంగల్ లో నీలిరంగు జెండా ఎగరాలనీ అప్పుడే పేదల బ్రతుకుల్లో వెలుగులు నిండుతాయంటున్నారు. తన పోటీ ఉన్న కుంటుంబాల పెత్తనం వర్సెస్ పేదరిక నిర్మూలన గా పేర్కొన్నారు.

అందరు ఆశీర్వదించాలి

- తాండూరును నెంబర్ వన్గా మారుస్తా
- యువత కోసం పారిశ్రామిక హబ్ తెస్తాం
- బీఆర్ఎస్ పార్టీని తరిమి కొట్టాలి
- కాంగ్రెస్ అభ్యర్థి, డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి
- అట్టహాసంగా కురుమ సంఘం ఆత్మీయ సమ్మేళనం
- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

వికారాబాద్, నవంబరు 23, (మనం ప్రతినిధి): అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అందరు ఆశీర్వదించాలని ఆ పార్టీ తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థి, డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణంలో కురుమ, యాదవ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో యాదవ, కురుమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్ రెడ్డికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరులో తిష్టవేసిన ప్రమాదకర శక్తులకు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలన్నారు. జరుగుతున్న ఆరాచకానికి, వచ్చే సంక్షేమానికి జరుగుతున్న యుద్ధం అని అన్నారు. గత ఎన్నికల్లో ఎవరికి ఓటు వేస్తే ఎవరికి లాభం జరిగిందో ఆలోచించాలన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని తరిమి కొట్టాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఓటు వేసిన ప్రతి ఒక్కరు గర్వపడేలా పనిచేస్తానని అన్నారు. తాండూరును అభివృద్ధిలో, సంక్షేమంలో నెంబర్ వన్ గా నిలిచేలా కృషి చేస్తానని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడం కోసం పారిశ్రామిక హబ్ను తెస్తామన్నారు. ఎన్నికల్లో అందరు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలన్నారు. మరోవైపు కురుమ, యాదవ సంఘం సమ్మేళనానికి తాండూరు పట్టణం, యాలాల, పెద్దేముల్, బషీరాబాద్ మండలాల నుంచి సభ్యులు, జనాలు భారీ ఎత్తున తరలివచ్చారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో జోష్ నిండింది. ఈ సమ్మేళనంలో యాలాల మండలం అగ్గనూర్, తాండూరు మండలం మైసమ్మ తాండా, పెద్దేముల్ మండలం ఆత్కూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్. లైబ్రరీ మాజీ చైర్మన్ మురళీ కృష్ణ గౌడ్, మండల అధ్యక్షులు జన్నె నాగప్ప, నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ మండలాల సభ్యులు, పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సారూ జర మా సమస్యలు తీర్చుండ్రి

- అరిఘోస పడుతున్న వేలాది రిటైర్డ్ కార్మికులు, సమస్యలు తీర్చమని వేడుకోలు
- నేడు మంచిర్యాలలో ఆశీర్వాద సభ ఎన్నికల ప్రచారంలో కేసీఆర్

మంచిర్యాల, నవంబర్ 23 (మనం న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర్ రావు శుక్రవారం మంచిర్యాల జిల్లాకు రానున్నారు. మంచిర్యాల పట్టణంలో కలెక్టర్ కార్యాలయం వద్ద గల స్థలంలో ఆయన ఆశీర్వాద సభ ద్వారా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. అందుకు స్థానిక బడా నాయకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడ సింగరేణి ప్రాంతం కావడం, బెల్లంపల్లి, చెన్నూర్, మంచిర్యాల నియోజకవర్గాల అభ్యర్థుల గెలుపును శాసించే సింగరేణి కార్మికుల వారి కుటుంబాల ఓట్లు ఉండటంతో వారికి ఎలాంటి వరాలు, హామీలు ఇస్తారో అని సింగరేణిలో పనిచేస్తున్న, పనిచేసిన రిటైర్డ్ కార్మికులు లెక్కలు వేసుకుంటున్నారు. తమ సమస్యలను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని, ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని, ఆసరా పెన్షన్లు తమకు కూడా ఇవ్వాలని, స్థలాలు ఇచ్చి, ఇళ్ళు కట్టుకోవడానికి రుణమియ్యాలని ముఖ్యమంత్రిని కోరుతున్నారు. పూర్తి వివరాల ప్రకారం చూస్తే, ఇక్కడ ముఖ్యంగా ముఖ్యమంత్రి వద్దకు చేరవలసిన అంశం ఏమిటంటే సింగరేణి వ్యాప్తంగా సింగరేణిలో 30 నుంచి 40 ఏళ్ల పాటు ఉద్యోగం చేసి పదవీవిరమణ పొంది ఆర్థిక భారంతో, సరి అయిన వైద్యం అందక దుర్భర జీవితం గడుపుతున్న దాదాపు 70 నుంచి 80 వేల కార్మికులున్నారు. 1985 ప్రాంతంలో దాదాపు ఒక లక్షా పదహారు వేల మంది కార్మికుల్లో మర్చి, 2023 వరకు రిటైర్డ్ అయిన కార్మికులున్నారు. వీరికి చాలీచాలని పెన్షన్ అనగా 320 మాత్రమే తీసుకుంటు చావో రేవో అని జీవనం సాగిస్తున్న కుటుంబాలున్నాయి. పెన్షన్ స్కీం 1998 నుంచి అమల్లోకి వచ్చింది, అమలు అవుతున్నది. అయితే పెన్షన్ మాత్రం జానా ,బెత్తడు లాగా ఉండటం తో పెరిగిన ధరలకు ఎలా బ్రతకాలో అర్థం కాక బ్రతుకులను వెల్లదీస్తున్నారు. ప్రతి ఎన్నికలలో వీరి ఓట్లు మాత్రం తీసుకుంటూ హామీలు ఇస్తూ మర్చిపోతున్నారు. గెలిచిన నాయకులు. అలా కాకుండా ప్రతి రాజకీయ పార్టీ సింగరేణి కాలరీస్ రిటైర్డ్ కార్మికులుగా తమ సమస్యలను వారి రాజకీయ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టాలని సింగరేణి కాలరీస్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, మంచిర్యాల నాయకులు కోరారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత ముచ్చటగా మూడవ సారి ఎన్నికలు జరుగబో తున్నాయి. ఈ ఎన్నికల సందర్భంగా ప్రతి రాజకీయ పార్టీ ఉచిత పథకాలు,గ్యారంటీ పథకాలు, రుణ మాఫీలు లాంటి హామీలు ఇస్తున్నాయి. కానీ దేశానికి వెలుగులు నింపి, సుధీర్గ కాలం సేవలు అందించి రిటైర్డ్ అయిన సింగరేణి కార్మికుల సమస్యలను మాత్రం ఎందుకో చేర్చడం లేదని. ఆరు పదుల తర్వాత నుంచి ఎదురయ్యే ఆర్థిక బాధలు, అనారోగ్య సమస్యలు, ఇలా ఇన్నో మాకు ఉన్నాయని ఈ రోజుల్లో ఇంటి సరుకులు, కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని తమకు వచ్చే చాలీ చాలని సింగరేణి నెల పెన్షన్‌తో భార్యా, భర్తలం బ్రతుకులను వెళ్ళదీ స్తున్నామని రిటైర్డ్ కార్మికులు ఆవేదనగా చెప్పారు ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్డ్ అయిన తర్వాత కూడా డి.ఏలు, ఆరోగ్య భీమా లాంటివి అమలు పరుస్తామని హామీలు ఇస్తున్నారని మరి మా వైపు ఎందుకు చూడటం లేదో అని మాకు ఆవేదనగా ఉన్నది. కొత్తగూడెం నుంచి బెల్లంపల్లి వరకు సింగరేణి గనుల ప్రాంతాలలో దాదాపు 11 అసెంబ్లీ నియోజక వర్గాలలో మేము ఉన్నామని అన్నారు. 1991 ప్రాంతంలో సింగరేణిలో నష్టాల్లో బిఎఫ్.ఐ.ఆర్‌కు వెళ్ళినప్పుడు సంస్థ నిలబడాలని, లాభాలు రావాలని కష్ట పడ్డ నాటి కార్మికుల మొదలు నేటి వరకు పదవి విరమణ చేసిన రిటైర్డ్ కార్మికుల కష్టాలను పట్టించుకోవాలని కోరుతున్నామన్నారు తెలంగాణా రాష్ట్రం రావాలని ఉద్యమంలో కూడా తాము ముసలి వయస్సులో కూడా కీలక పాత్ర పోషించామని, ఇతర ప్రజల మాదిరిగానే మేము కూడా ప్రజలమే. మాకు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సౌకర్యాలు ఇచ్చి మమ్మలిని, మా కుటుంబాలను ఆదుకోవాలని ముఖ్యమంత్రిని కోరుతున్నామన్నామని, భ్యర్తిస్తున్నామని అన్నారు. తమ ఆర్థిక బాధలు తీరాలంటే తమకు ప్రస్తుత ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆదాయ పరిమితిని సింగరేణి కార్మికులను నల్ల సూర్యులుగా పరిగణించి ప్రత్యేక మార్గదర్శకాలతో ఐదు లక్షల లోపు ఆదాయం ఉన్నవారికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు అదేవిధంగా ప్రభుత్వాలు మారినప్పుడల్ల ఇతర ప్రజలకు వృదాప్య పెన్షన్, వికలాంగుల పెన్షన్, వితంతు పెన్షన్ల పరిమితిని పెంచుతున్నారు, సంతోషమే అయిన మాకు కూడా ఆసరా పెన్షన్‌ను కూడా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఉచిత వైద్య సౌకర్యం కలిపించాలని, ఆరోగ్య శ్రీ కార్డ్ పరిధిలోకి తెచ్చి ఆరోగ్య శ్రీ కార్డ్ ఇవ్వాలని కోరుతున్నారు. ఇక్కడ ఒక విషయం చెప్పాలి. సింగ రేణిలో రిటైర్ అయిన వారికి 40 వేలు కట్టించుకుని సి.పి.ఆర్.ఎం.ఎస్ -స్కీం ద్వారా సింగరేణి కంపెనీ మెడికల్ కార్డ్ ఇస్తున్నది. దాని పరిమితి 8 లక్షల వరకు పెట్టారు. రోగం వస్తే ఆ కార్డుతో ఆసుపత్రికి వెళితే సవాలక్ష ఆంక్షలు పెడుతున్నారు. బయటి ఆసుపత్రుల్లో వైద్యం స్వీకరిస్తే మెడికల్ కార్డ్ నుంచి నగదు కోత విధిస్తున్నారు. పెద్ద రోగాలకు అవి ఏమాత్రం సరిపోవడం లేదు సరి కదా, ట్రీట్మెంట్ కు అవి ఖర్చు అయిపోతే ఇక రోగం వస్తే ఒక్క నాయ పైసా కూడా వీరి వద్ద ఉండటం లేదు ఇది వాస్తవం. ఇక ఏదైనా రోగం వస్తే అంతే సంగతులు, జీవన మరణ సమస్యగా మారింది వీరి పరిస్థితి. కాబట్టి సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు కూడా అన్ని రకాల అపరిమిత ప్రభుత్వ వైద్య సేవలు ఉచితంగా ఇస్తే వారి ఆరోగ్య జీవనం బాగుపడుతుంది. అదేవిధంగా రిటైర్డ్ అయిన తర్వాత ఉండటానికి గూడు అనగా స్వంత ఇళ్ళు లేని కుటుంబాలు కూడా ఉన్నాయి. అలంటి వారికి ఉండటానికి స్వంత ఇంటి సౌకర్యం కోసం 200 గజాల స్థలం, కట్టుకోవడానికి 15 లక్షల వడ్డీ లేని ఋణం ఇవ్వాలని కార్మికులు కోరు తున్నారు. వీరితో పాటు యువత కూడా గత ఎన్నికల హామీని నిలబెట్టుకోలేదని ఈ సారి అయినా నూతన గనులను ఏర్పాటు చేసి తమకు ఉద్యోగాలు కలిపించాలని కోరుతున్నారు. ముఖ్యమంత్రి కే.సి.ఆర్.ను బారాసా నాయకులు సింగరేణి పాలిట దేవుడిగా పోల్చుతుంటారు. మరీ ఈ రోజు సభలో ఎలాంటి వరాలు ఇస్తారో వేచి చూడాలి.

తాండూరు సేవకు కృషి..!

- జమాతే ఇస్లామి హింద్ మద్దతు మరువను
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి

వికారాబాద్, నవంబరు 23, (మనం ప్రతినిధి): తాండూరు నియోజకవర్గ సేవకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని జమాతే ఇస్లామి హింద్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన మనోహర్ రెడ్డికి జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షులు సయ్యద్ ముబ్బషీర్ ఆధ్వర్యంలో సభ్యులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సభ్యులు తాండూరులో విద్యారంగ సమస్యలు, నిరుద్యోగ యువత సమస్యలు, పాలిటెక్నిక్, ఐటీఐ కాలేజీలు, వైద్య సమస్యలు, ముస్లింలకు రాజకీయ సాధికారత కల్పించాలని, మరికొన్ని డిమాండ్లను మనోహర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ఇందుకు మనోహర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. తాండూరు నియోజకవర్గ అభివృద్ధి సేవకు కృషి చేస్తానని అన్నారు. జమాతే ఇస్లామి హిందు సభ్యుల డిమాండ్లను నెరవేరుస్తానని అన్నారు.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు వారు ఇచ్చే మద్దతు మరవలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, అబ్దుల్ రవూఫ్, మసూద్, అబ్దుల్ ఖవి, వనపర్తి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖాజ(పాషా (భాయి), ఎంపీజే జిల్లా అధ్యక్షులు ఫహీం ఖాన్, అబ్దుల్ రహీం, మహమ్మద్ లయాఖ్ అలీ, అతీక్ అహమ్మద్, నజీర్ అహమ్మద్, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

నేడే వినాయక కన్వెన్షన్ ప్రారంభం

- సుందరంగా ముస్తాబైన ఫంక్షన్ హాల్
- ప్రత్యేక హోమాలు, పూజలు

వికారాబాద్, నవంబర్ 23, (మనం ప్రతినిధి): తాండూరు పట్టణంలోని పాతకుంట ఆదర్శ నగర్‌లో నిర్మించిన వినాయక కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ప్రారంభానికి ముస్తాబైంది. తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ విఠల్ నాయక్ ఆధ్వర్యంలో నేడే ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు చేశారు.కన్వెన్షన్ ప్రారంభం సందర్భంగా ఫంక్షన్ హాల్లో వేదపండితుల సమక్షంలో ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించనున్నారు. తాండూరులో ఎక్కడా లేని విధంగా ఈ ఫంక్షన్హాల్ను నిర్మించినట్లు విఠల్ నాయక్ తెలిపారు. సుమారు 3 ఎకరాల స్థలంలో ఫంక్షన్ హాల్, ఒక ఎకరా స్థలంలో పార్కు నిర్మించినట్లు చెప్పారు. అధునాతన హంగులతో, అన్ని వస్తులతో పూర్తి స్థాయి ఎసి హాల్‌లతో సుందరంగా తీర్చిదిద్దినట్లు చెప్పారు. కన్వెన్షన్ ప్రారంభోత్సవం సందర్భంగా గనుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిలతో పాటు రాజకీయ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే సౌభాగ్య లక్ష్మి పథకం

- ప్రతి మహిళకు 3000 పెన్షన్ ఇస్తాం
- 400 రూపాయలకు గ్యాస్ సిలిండర్
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

బషీరాబాద్, నవంబర్ 23, (మనం న్యూస్): బషీ రాబాద్ మండలంలో గు రువారంరోజు పలు గ్రా మాలలో ఎన్నికల ప్రచారం భాగంగా మాసన్ పల్లి, గో ట్టిగా కాలన్, గొట్టిగా ఖు ర్దు, బద్లాపూర్, బద్లాపూర్ తాండ, కాశీంపూర్ గ్రామాలలో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో 57 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి పెన్షన ఇస్తున్నాం, ఎరాష్ట్రంలో లేని సంక్షేమ ప థకాలు మన రాష్ట్రంలో చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ దక్కిం దని అన్నారు, మహిళలకు షాదీ ముబారక్ కళ్యాణ్ లక్ష్మి కెసిఆర్ కిట్టు ఇతర పథకాలు అందిస్తున్నామని, కర్ణాటకలో ఒక శాతం పెన్షన్ కూడా ప్రజలకు ఇవ్వడం లేదు, దేశంలోనే సంక్షేమ పథకాలుకు పెద్దపీట వేసిన ఘనత తెలంగాణదే రైతులకు మనం నాణ్యమైన ఉచిత విద్యుత్తును 24 గంటలు ఇస్తూ ఉంటే కాంగ్రెస్ కర్ణాటకలో ఐదు గంటలు మాత్రమే ఇస్తుంది అన్నారు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే 16,000 రైతులకు రైతుబంధు ఇస్తాం మరియు కాంగ్రెస్ అభ్యర్థి మన ఊరు మన ప్రాంతానికి చెందిన వాడు కాదు ఇంటోడు ఇంటోడే బయటి వాడు బయటివాడు కాబట్టి మీ బషీరాబాద్ బిడ్డను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి మాణిక్ రెడ్డి మునీందర్ రెడ్డి హరి సుధన్ రెడ్డి సుధాకర్ రెడ్డి సర్పంచ్ సాబీర్, కాలీద్, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నర్సిరెడ్డి, ఉప సర్పంచ్ మల్లేష్, వివిధ గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

యాలాల్, నవంబర్ 23, (మనం న్యూస్) : యాలాల్ మండల్ సంగం కుర్దు హాజీపూర్ కిష్టాపూర్ గోరెపల్లి దేవనూర్ పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తుందని అవినీతి పాలన అంతం కోసం బుయ్యని మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత పాలకుల మాటలు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారెంటీ పథకాలలో మహాలక్ష్మి పథకం ద్వారా 2500 రూపాయలు, 500 గ్యాస్ సిలిండర్, 15 వేల రూపాయలు రైతులకు, 10,000 వ్యవసాయ కూలీలకు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లను ఇల్లు లేని వారికి ప్రభుత్వ స్థలం, ఐదు లక్షల రూపాయలు ఇప్పిస్తామని, గ్రామాలకు తిరుగుతూ వివరించారు.అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో పిఎస్‌సిసి చైర్మన్ సురేందర్ రెడ్డి డాక్టర్ సంపత్ రాకేష్ మహారాజ్ మండల ప్రెసిడెంట్ నర్సిరెడ్డి సంఘం హనుమంతు ముదిరాజ్ బీసీ సెల్ అధ్యక్షుడు అమృతప్ప అయ్యంగారి బీమప్ప గోరేపల్లి మల్లప్ప దేవనూరు కాసిం విశ్వనాధ్పూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పైలట్ రోహిత్ రెడ్డి గెలుపు ఖాయం

యాలాల్, నవంబర్ 23, (మనం న్యూస్): యాలాల మండల బెన్నూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతుంది తాండూర్ శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని బెన్నూర్ సర్పంచ్ పటాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిటిసి లక్ష్మప్ప మాజీ ఎంపీటీసీ శరణు బీఆర్ఎస్ పార్టీ నాయకులు అందరూ కలిసి పెద్ద ఎత్తున ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మరియు రోహిత్ రెడ్డి గారు చేసిన అభివృద్ధిని మరియు టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ను వివరిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే పింఛన్ ను పెంచడం జరుగుతుంది, భూమి లేని నిరుపేదలకు కెసిఆర్ బీమా ఇవ్వడం జరుగుతుంది. అర్హులు అయిన మహిళలకు నెలకు 3000 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. రైతుబంధు 16,000 రూపాయలకు పెంచడం జరుగుతుంది. గ్యాస్ సిలిండర్ 400 రూపాయలకు ఇవ్వడం జరుగుతుంది. ఇలా చాలా పథకాలు అమలు చేస్తారు బిఆర్ఎస్ పార్టీకి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వివరిస్తూ ప్రజలను రోహిత్ రెడ్డి గారికి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది.

గడీల పాలనను పారద్రోలుదాం

సూర్యాపేట నవంబర్ 23, మనం ప్రతినిధి: రాష్ట్రంలో గడీల పాలన కొనసాగిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నియంతృత్వంగా వ్యవహరిస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని పారద్రోలే అవకాశం ప్రజలకు వచ్చిందని బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్ అన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని పెన్‌పహాడ్ మండలం నాగులపాడు, దోసపహాడ్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... బహుజనుల కోసం పోరాటం చేస్తున్న బిఎస్‌పి పార్టీని ఓటు వేసి గెలిపించాలని, అగ్రకులాల పాలన తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, బీసి బిడ్డనైన నన్ను కాపాడుకోవాల్సిన బాధ్యత మీ మిద ఉందని పేరొన్నారు. అనంతరం కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన సూమారు 500 మంది వట్టె ఆధ్వర్యంలో బిఎస్‌పిలో చేరారు. పార్టీ కండువ కప్పిన వారిలో బొబ్బగాని నవీన్, లింగరాజు, వీరస్వామి, వీరయ్య, సీతరాములు, శ్రీను, నాగయ్య, కోటేష్, రాకేష్, రవి, సైదులు, సుమన్, యాదగిరి, కొండల్, నాగయ, లింగయ్య, గోపాల్, తదితరులు ఉన్నారు. అలాగే టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ నాతాల రాంరెడ్డి, వెంకన్న, అంజయ్య, జనార్ధన్, సైదులు, జానయ్యకు మద్దతు పలికారు.

పాటల సీడీని ఆవిష్కరించిన వట్టె

సింగర్ సారగండ్ల మంజుల పాడిన పాట సీడీని గురువారం బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగర్ మంజుల మాట్లాడుతూ.... వట్టె జానయ్య యాదవ్ అన్నపై జరుగుతున్న అక్రమదాడులను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. హత్యరాజకీయాల నేపథ్యంలో పాడిన పాట జానన్నకు అండగా జనం అంతా ఉండగా పాటలు పాడినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా వట్టె మాట్లాడుతూ..... పాటల ద్వారా సంక్షేమ పథకాల పేరుతో హత్యరాజకీయాలతో ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలను తరమికొట్టేందుకు ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాంరెడ్డి, సర్పంచ్ మల్లయ్య, ఎంపిటిసి మల్లయ్య, సైదులు, ఆశోక్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించండి

సూర్యాపేట టౌన్ నవంబర్ 23, మనం న్యూస్: రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని, మీ ఇంటి బిడ్డగా మంత్రి జగదీష్‌రెడ్డిని ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని ఆయన సతీమణి సునీత అభ్యర్థించారు. గురువారం పట్టణంలోని 35వ వార్డులో ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... గత పాలకుల హయంలో అభివృద్ధికి నోచుకోని సూర్యాపేట కనివిని ఎరుగని రీతిలో మంత్రి చేసిన అభివృద్ధి కళ్ల ముందు కనబడుతుందని తెలిపారు. గతంలో ఓటు వేసిన నాయకులు ఇక్కడి అభివృద్ధిని విస్మరించారని, బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేటను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలు బాగుపడాలంటే మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

బిఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎంపిటిసి కూమారుడు

ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలోని ఏపూర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎంపిటిసి రాంరెడ్డి కూమారుడు చిలుముల గోపాల్‌రెడ్డి, కడారి చంద్రారెడ్డి, బీరెల్లి సుధాకర్‌రెడ్డి, పన్నాల మల్లారెడ్డి, సత్యనారాయణ, కరుణాకర్‌లతో పాటు మరో మరికొంతమందిని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నాయకులను ప్రశ్నించండి

సూర్యాపేట టౌన్ నవంబర్ 23 మనం న్యూస్ః రాబోయే ఎన్నికలలో భాగంగా తమ పార్టీకి ఓటు వేయండి అంటు ఇంటింటికి ప్రచారానికి వచ్చే నాయకులను సమస్యలపై ప్రశ్నించాలంటు ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల మౌళిక సమస్యలు పట్టని రాజకీయ నాయకులు ఎన్నికల్లో గెలిచేందుకు రకరకాల వాగ్దానాలు చేసి ప్రలోభాలకు గురి చేసి ఓట్లు వేయించుకుంటున్నారని, గెలిచిన తర్వాత ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ, ప్రభుత్వ విద్య సంస్థలలో ఉన్న సమస్యలు, పెరుగుతున్న నిత్యవసర ధరలు ఇలా చెప్పుకుంటు పోతే అనేక సమస్యలు పేద, మధ్యతరగతి ప్రజలను పట్టిపీడిస్తున్నాయని, విద్య, వైద్యం, ఉపాధి కల్పించాలని, నాయకులను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంజద్, కార్తీక్, ఆశోక్, ప్రశాంత్, మధు పాల్గొన్నారు.

ఖమ్మం అభివృద్ధి ప్రధాత..

ఖమ్మం, నవంబర్ 23, (మనం న్యూస్): ఖమ్మం నగరాన్ని అభివృద్ధి చేసిన ఘనత రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దక్కుతుందని ఖమ్మం నగరంలోని 15వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు అన్నారు. బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి పువ్వాడ విజయాన్ని కాంక్షిస్తూ మేడారపు ఆధ్వర్యంలో డివిజన్ లోని ధంసలాపురం ఏరియాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి అజయ్ నాయకత్వంలో ఖమ్మం నగరంలో జరిగిన అభివృద్ధి తో పాటు దశాబ్ద కాలంగా ప్రభుత్వం అందించిన పథకాలను, ఎన్నికల మ్యానిఫెస్టో ను ఇంటింటికీ తిరిగి వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. ఒకప్పుడు ఎట్లుండే ఖమ్మం అనే స్థాయి నుండి నేడు అద్భుతంగా ఉందనే స్థాయికి తీసుకొచ్చిన అజయ్ అన్న గెలుపు కోసం పని చేయడమే తమ ముందున్న కర్తవ్యమన్నారు. గత పది సంవత్సరాలలో 3 వేల కోట్ల రూపాయల తో నియోజక వర్గంలో ఎన్నడూ జరగని అభివృద్ధిని చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి, మంత్రి అజయ్ కే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో మురికి కూపంగా ఉన్న గోళ్ళపాడు కాలువను తెలంగాణ ప్రభుత్వ సహకారంతో రూ100 కోట్లతో ఆధునీకరించి సుగంధ పరిమళాలు వెదజల్లే లా చేసి ప్రజల సమస్యకు విముక్తి కల్పించడం జరిగిందన్నారు. ధంసలాపురం బ్రిడ్జి, కూడలి అభివృద్ధి పనులు చేశారన్నారు. గుక్కెడు త్రాగు నీటికోసం నిత్యం నీటి యుద్దాలు జరిగే పరిస్థితి నుండి రూ.265 కోట్ల తో మిషన్ భగీరద పదకం కింద ఇంట్లోనే నల్లా తిప్పితే రోజు త్రాగు నీరు లభించేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. వీటితో పాటు లకారం ట్యాంక్ బండ్ నిర్మాణం, నూతన బస్టాండ్,నూతన మున్సిపల్ కార్యాలయ నిర్మాణం, దంసలాపురం రైల్వేబ్రిడ్జి నిర్మాణం, ఐటీ హబ్ ఏర్పాటు తో పాటు సీసీ డైన్,రోడ్ల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు,ప్రధాన కూడళ్ల ఆధునీకరణ, వైకుంఠదామాల ఏర్పాటు,జిమ్ లు, పార్కుల ఏర్పాటు ను తెలంగాణ ప్రభుత్వ సహకారంతో వేలాది కోట్ల రూపాయలు వెచ్చించి చేయడం జరిగిందని తెలిపారు.దీనితో పాటు తెలంగాణ ప్రభుత్వ హయాంలో ప్రజల సంక్షేమానికి కూడా పెద్దపీట వేయడం జరిగిందని వివరించారు. ఈ అభివృద్ధి కొనసాగేందుకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తు పై ఓటు వేసి పార్టీ అభ్యర్థులను మరలా గెలిపించాలని కోరారు...ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సత్యాల మధు, మందడపు ప్రసాదరెడ్డి, రాజారాం, శీలం శ్రీనివాస్, గుండు సతీష్, అకుతోట గంగ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీదే అధికారం

- ఈనెల 25న హుజూర్‌నగర్‌లో జేపీ నడ్డా రోడ్ షో
- బీజేపీ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి

హుజూర్‌నగర్, నవంబర్ 23, మనం న్యూస్: భారత ప్రధాని మోడీ దేశ వ్యాప్తంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు తెలంగాణరాష్ట్రంలో బీజేపీ గెలిపిస్తాయని, సీఎం కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని కర్నాటక ఎంఎల్‌సీ రవికుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్య రెడ్డి అన్నారు. గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి ని వాసంలో ఏర్పాటు చేసిన బీజేపీ నియోజకవర్గ స్థాయి ముఖ్యనాయకల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు ముఖ్యఅతిథులుగా హజరై మాట్లాడుతూ..... బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని ఆచరణ సాధ్యం కానీ హమీలతో ముందుకోస్తున్న ఆ పార్టీలను ఓడించాలన్నారు. రైతులను, దళితులను, మహిళలను, నిరుద్యోగు లను మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. ఈనెల 25న జాతీయ బీజేపీ అధ్యక్షులు జేపీ. నడ్డా హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్న రోడ్ షోలో పాల్గొంటారని నియోజకర్గ వ్యా ప్తంగా బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హజరై వి జయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలతరెడ్డి విజయానికి పార్టీ కార్యక ర్తలు సైనికులా పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జ్ ప్రభారి రమేష్, పార్ల మెంట్ ఇంఛార్జ్ చాడ శ్రీనివాస్, బీజేపీ ముఖ్యనాయకులు పత్తిపాటి విజయ్, గుండెబోయిన వీరబాబు, ఇంటి రవి, కుందూరు కోటిరెడ్డి, వినోద్, సాయి, రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మార్కెట్‌కు సెలవు

సూర్యాపేట టౌన్, నవంబర్ 23, మనం న్యూస్: సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు అధిక మొత్తంలో ధాన్యం వచ్చినందున, ఆ ధాన్య ఎగుమతులు, వర్షము వచ్చే అ వకాశం ఉన్నందున మార్కెట్‌కు సెలవు ప్రకటించడం జరుగుతుందని కార్యదర్శి ఫసియోద్దిన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శ నివారం నుండి రైతులు తమ ధాన్యమును తీసుకునిరావాలని కోరారు.

ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

- ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి
- సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ
- సీపీఎం పార్టీ ఇంటింటి ప్రచారం

హుజూర్‌నగర్, నవంబర్ 23, మనం న్యూస్: సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించి సీపీఎం పార్టీ సత్తా చాటాలని, ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే అని సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని పలు వార్డుల్లో ఆమె స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సీపీఎం పార్టీ నిరంతరం ప్రజల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు సాగిస్తుందని అన్ని వర్గాల సమస్యలను భుజాన వేసుకుని పోరాటాలతో ముందుకు వెళ్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. నియోజకవర్గంలో పార్టీ ఎమ్మెల్యేలు అరిబండి లక్ష్మీనారాయణ, జూలకంటి రంగారెడ్డిలు చేపట్టిన అభివృద్ధి పనులు నేటికిని చిరస్మరణీయమన్నారు. వారి స్ఫూర్తితో పనిచేస్తానని ఆశీర్వధించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఆయా వార్డులలో మహిళలు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టేపు సైదులు, కొప్పుల రజిత, వెలుగూరు జ్యోతి, మేకనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, తురక వీరయ్య, కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి, నర్సింగ్ లింగమ్మ, లక్ష్మమ్మ, రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, చింతకాయల పర్వతాలు, సాంభయ్య, వీరస్వామి, అక్కమ్మ, నాగమణి, మట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోదాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా

- ఆశీర్వదించి గెలిపించండి
- కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లయ్యయాదవ్

కోదాడ, నవంబర్ 23, మనం న్యూస్: కాళేశ్వరం, ఎస్సారెస్పీ నీళ్లను మోతే, మునగాల, నడిగూడెం మండలాలకు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీది, 2850 డబుల్‌బెడ్ రూం ఇళ్ళను నియోజకవర్గ వ్యాప్తంగా ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిధి అని కోదాడ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ... గత 55సంవత్సరాలుగా కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పరిపాలించాయి కానీ తెలంగాణ రాష్ట్రంలో గత 10సంవత్సరాల నుండి జరిగిన అభివృద్ధి అంతకుముందు 55సంవత్సరాలు ఎందుకు జరగలేదన్నారు. ఈ ప్రభుత్వాలు ప్రజలను కేవలం జండాలు మోసే కూలీలగానే చూశాయన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో పేదప్రజలకు రైతులకు ఉపయోగపడు పథకాలు ఎన్నో వచ్చాయని తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పథకాలు లేని ఇల్లు లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే ఎన్నికలలో కోదాడ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మీ అన్నగా మీ అప్పుడుగా మీ మధ్యనే ఉంటూ మీకు సేవ చేసుకుంటానన్నారు. కోదాడ నియోజకవర్గంలో గతంలో పరిపాలించిన పాలకులు ఒక్కరు కూడా బీసీలు లేరని రాకరాక బీసీకి అవకాశం వస్తే ఈ అగ్రకులాలు ఏకమయి బీసీ బిడ్డనైన తనను ఓడించాలని చూస్తున్నారన్నారు. కోదాడను హైదారాబాద్‌ను తలపించేలా తీర్చిదిద్దుతానని హైటెక్ బస్టాండ్, క్రీడాప్రాంగణం ఏర్పాటు చేస్తానని హమీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని నియోజకవర్గ వ్యాప్తంగా 900లమందికి గృహలక్ష్మీ పథకం క్రింద ఇండ్లను మంజూరు చేస్తానన్నారు. కోదాడ చెర్వుకట్టపై దేవాలయాన్ని నిర్మించి ఆధ్యాత్మిక కేంద్రంగా మారుస్తానన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

అప్రమత్తంగా ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

- సూర్యాపేట, కోదాడలో కమిషనింగ్ ప్రక్రియను పరిశీలన
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యస్. వెంకట్రావ్

సూర్యాపేట, నవంబర్ 23, (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికల కోసం ఈవీఎం యంత్రాలు కమిషన్ ప్రక్రియ అధికారులు అప్రమ్తంగా పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని ఏఎంసీ మార్కెట్ యార్డ్, కోదాడలోని ఏయమ్‌సి యార్డ్‌లలో ఏర్పాటు చేసిన ఈవీఎం యంత్రాల కమిషన్ నింగ్ ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం పరధిలో 20మంది అభ్యర్థులు కోదాడలో 34 మంది ఎమ్మెల్యేగా పోటి చేస్తున్నారని అదనపు బ్యాలెట్ యూనిట్ల రాండనైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి ఈవీఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించామని అన్నారు. సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 271 పోలింగ్ కేంద్రాలు, కోదాడలో 296 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటికి 25శాతం అదనంగా బ్యాలెట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లు విని ప్యాట్లు కమిషనింగ్ చేస్తున్నామని తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో రిజర్వ్ తో కలిపి 676 బ్యాలెట్ యూనిట్లు, 338 కంట్రోల్ యూనిట్లు, 379 వివిప్యాట్‌లు, కోదాడలో రిజర్వ్‌తో కలిపి 1110 బ్యాలెట్ యూనిట్లు 370 కంట్రోల్ యూనిట్లు 414 వివిప్యాట్‌లు కమిషనింగ్ చేయడం జరుపుతున్నారు. ఈవిఎం యంత్రాల కమిషనింగ్ చేసే సమయంలో ఈవీఎం వివిప్యాట్ నెంబర్లను ఒకటికి పదిసార్లు పరిశీలించాలని యంత్రాలను కమిషన్ చేసి సీల్ చేసే సమయంలో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకుంటున్న ఉద్యోగులతో కలెక్టర్ ముచ్చటించారు. ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది వారు వినియోగించుకుంటున్న పోస్టల్ బ్యాలెట్ వివరాలను ఆర్వో సూర్యానారాయణను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఓలు విరబ్రహ్మచారి, సూర్యానారాయణ, ఎర్ఓ శ్యాముసుందర్‌రెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దొరల పాలన పోవాలి.. మార్పు రావాలి

జమ్మికుంట, నవంబర్ 23 (మనంన్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు చెల్లెని కరెన్సీ నోటు అని చెల్లని కరెన్సీ నోటును జేబులో పెట్టుకుంటే జైలుకు వెళ్లడం ఖాయమని టిపిసిసి చీఫ్ ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. గురువారం కరీంనగర్ జిల్లా హుజరాబాద్ నియోజకవర్గం జమ్మికుంటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన ప్రజా విజయభేరి సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రేవంత్ రెడ్డి అశేష జన సందోహాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో బలిదానాలపైన ఏర్పడ్డ తెలంగాణను ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణగా మారుస్తానంటూ ఉత్తర రాకుమారా ప్రగల్భాలు పలికి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుంపటిగా మార్చాడని తీవ్రంగా దుయ్యబట్టారు. విద్యార్థుల బలిదానాలను ఆపాలనే సంకల్పంతో సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే అలాంటి తెలంగాణలో కెసిఆర్ దొరల పాలన సాగిస్తూ నిరుద్యోగులను, ఉద్యోగులను నయవంచనకు గురి చేస్తూ నీరో చక్రవర్తిలా తయారయ్యాడని ఇకనైనా తెలంగాణ రాష్ట్రంలో సమూల మార్పు రావాలి, దొరల పాలన పోవాలి అంటే ప్రజలందరూ ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు సూచించారు. ఏడుసార్లు హుజరాబాద్‌లో ఎమ్మెల్యే గెలిచిన ఈటెల రాజేందర్ ఆత్మగౌరవం పేరిట గెలిచి ప్రజలను నయవంచన గురి చేశాడని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నుండి నయా పైసా నియోజకవర్గ అభివృద్ధి కోసం తీసుకురాలేని అసమర్ధ నాయకుదన్నారు. హుజరాబాద్ అభివృద్ధిని మరిచి హుజురాబాద్ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని కూట్లేరాయి తీయలేనివాడు ఎట్లే రాయి తీస్తా అన్న చందంగా హుజురాబాద్ ప్రజలను విడిచి గజ్వేల్‌లో పోటీ చేయడం విడ్డూరంగా ఉందని తీవ్రంగా దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు .మాయమాటలు ప్రజలను నయవంచన గురి చేసేందుకు వస్తున్న బారాస, భజాపా పార్టీలకు కర్రు కాల్చి వాత పెట్టి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోరాటాల గడ్డగా పేరొందిన హుజురాబాద్ నియోజకవర్గం ఎన్నో ఉద్యమాలకు పెట్టింది పేరని ఇక్కడి మట్టిలో ఎంతో మంది నాయకులు జాతీయ రాజకీయాలను శాసించిన మహోన్నత వ్యక్తులను కలిగిన గడ్డ హుజరాబాద్ గడ్డ అని కితాబునిచ్చారు. అలాంటి గడ్డపై కోవర్టులు పోటీ చేయాలని చూస్తున్నారు అలాంటి కోర్టులకు చైతన్యవంతమైన హుజురాబాద్ ప్రజలు తమ ఓటు హక్కుతో గట్టి గుణపాఠం చెప్పాలని ప్రజలకు సూచించారు. మీ కోరిక నెరవేరాలన్న, కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రావాలన్న డిసెంబర్ 9 వరకు ఇదే ఉత్సాహం కొనసాగించాలన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అంటే దేశ మాజీ ప్రధాని పివి జిల్లా అని ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పడ్డ నాయకులు ఎంఎస్ఆర్, చోక్కారావు, ఇతర పార్టీ వ్యక్తి ముద్దసాని దామోదర రెడ్డిలు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఇప్పుడు జరిగే ఎన్నికలు ఆషామాషీ ఎన్నికల కావని దొరలకు, ప్రజలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని ఎన్నికల్లో ప్రజలే గెలవాలని రేవంత్ రెడ్డి అన్నారు. కేసిఆర్‌తో యుద్ధం చేసి గెలిచిన ఈటెల రాజేందర్ కేంద్ర ప్రభుత్వము నుండి ఏమైనా నిధులు తెచ్చారా ఇంకొక ఆయన ఉన్నాడు నమ్మి నాన పోస్తే పుచ్చు బుర్రలు అయినట్లు ఎంఎల్‌సి పదవి కోసం, కమిషన్‌ల కోసం పార్టీకి ద్రోహం చేశాడు. ఎంఎల్ఏ కంటే ఎంఎల్‌సి పదవి పెద్దది కానీ దొరగారి గడిలో గ్లాస్‌లో మందు పోయవచ్చు అనే ఉద్దేశంతో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాడు అంటూ కౌశిక్ రెడ్డికి చురకలాంటించారు. ఇద్దర్నీ చూసారు మీరంతా ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వోట్ వేయండి. మా పార్టీ గెలిచిన తర్వాత పివి జిల్లాను ప్రకటించే బాధ్యత ప్రణవ్ తీసుకుంటాడన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలందరూ తమ ఓటును ఒడితలప్రణవ్‌కు ఈనెల 30న జరిగే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలందరూ తమ ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెజాసా అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఎన్ఎస్‌యుఎస్ స్టేట్ ప్రెసిడెంట్ బల్మూర్ వెంకట్ నరసింహారావు, ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్ఈఎస్ స్టేట్ ప్రెసిడెంట్ మధు యాదవ్, పీసీసీ కమిటీ మెంబర్ దాసరి భూమయ్య ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ,మాజీ జెడ్పిటిసి అరకాల వీరేశలింగం, కిసాన్ సెల్ మాజి అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

దమ్ముంటే కాంగ్రెస్ విజయాన్ని ఆపండి

- భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం
- 30వ తారీఖు వరకు ఇదే ఉత్సాహంతో పని చేయండి
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం.వెంకటేశ్వర్లు
- అరకు మాజీ ఎమ్మెల్యే ఎన్ హెచ్ శివశంకర్ స్వామి

కరకగూడెం, నవంబర్ 23, (మనం న్యూస్): ఈ నెల 30వ తారీకు వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని పినపాక నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేశ్వర్లు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పినపాక నియోజకవర్గ సిపిఐ, టిడిపి, టిజెఎస్, వైఎస్ఆర్‌టిపి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి పాయం. వెంకటేశ్వర్లు గురువారం ఉదయం నుండి రాత్రి పది గంటల వరకు మండలంలోని ఉన్నా అన్ని గ్రామాలలో రోడ్డు షోతో పటు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోతే అటి సమీపంలోని ఎర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ ఈనెల 30వ తారీఖున జరుగు సార్వత్రిక ఎన్నికలలో భాగంగా హస్తం (చేతి) గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆయన వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించారని అన్నారు. 1.మహాలక్ష్మి 2.రైతు భరోసా 3.గృహజ్యోతి 4.ఇందిరమ్మ ఇండ్లు 5.యువ వికాసం 6.చేయూత వివిధ డిక్లరేషన్ లను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి చేసిన పనులను ప్రజలకు మరొకసారి గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీలో గెలిచి అభివృద్ధి పేరుతో అధికార పార్టీలో చేరిన స్థానిక ఎమ్మెల్యే భూకబ్జాలు, ఇసుక దందాలు, సెటిల్మెంట్లు చేసి తాను అభివృద్ధి చెందారే తప్ప నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదనీ అన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎంతోమంది కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, కావున కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తనను బలపరిచిన మిత్ర పక్ష పార్టీలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కర్ణాటక ఎక్స్ మినిస్టర్, ఏఐసీసీ ఇంచార్జ్ ఎన్ హెచ్ శివ శంకర్ రెడ్డి, చిక్బల్లాపూర్ జిల్లా అధ్యక్షులు. కేశవ రెడ్డి, సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు బోల్లోజు అయోధ్య,నియోజకవర్గ కార్యదర్శి పుల్లారెడ్డి,సమత్ భట్టుపల్లి సర్పంచ్,నియోజకవర్గ నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి,సీనియర్ నాయకులు,ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అలాగే నన్ను ఆదరించి గెలిపిస్తే మీ గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని అయినా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హూస్సెన్, సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు బుల్లోజు అయోధ్య చారి, సా రెడ్డి పుల్లారెడ్డి,మండల అధ్యక్షులు వంగరి.సతీష్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి,తదితరులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు అష్ట కష్టాలు పడ్డారు

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి
- నియోజకవర్గ అభివృద్ధిలో నా పాత్ర గణనీయం
- కూనంనేని సాంబశివరావు

పాల్వంచ, నవంబర్ 23, (మనం న్యూస్): పట్టణ పరిధిలో బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, సిపిఎం, టీడీపి, టీజేఎస్, ప్రజాపంతా బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కరకవాగు, సీతారామపట్నం, గట్టాయిగూడెం, వడ్డుగూడెం, శ్రీనగర్ కాలనీ, ప్రియదర్శిని కాలనీ, నవభారత్, గాంధీనగర్ తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు అష్ట కష్టాలు పడ్డారన్నారు. కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన వనమా వెంకటేశ్వరరావు అనే బిసి వ్యక్తిని నాయకునిగా నిలబెట్టి ప్రజల పక్షాన అసెంబ్లీకి పంపానన్నారు. కానీ ఆయన అటు బీసీలను, కాంగ్రెస్ పార్టీని నయవంచన చేసి తన స్వార్థ ప్రయోజనాల కోసం టిఆర్ఎస్ చెంతన చేరి ఆస్తులు కూడబెట్టుకున్నారు. ఇదిలా ఉంటే ఆయన కుమారుడు నియోజకవర్గంలోని కుటుంబాలను కూలుస్తూ రాక్షస ఆనందం పొందుతున్నాడన్నారు. ఇటువంటి నాయకులకు ఓటు వేసి మన బ్రతుకులను మనమే పాడు చేసుకోవద్దు అని ప్రజలకు సూచించారు. మరో వ్యక్తి సింహంలా జూలు విరుచుకుంటూ ప్రజలపై అనేక దండయాత్రలు చేసిన సంఘటన 2014 నుండి 18 వరకు చూసామన్నారు. ఇవన్నీ అనుభవించిన కొత్తగూడెం ప్రజానీకానికి తెలుసునీ, కూనంనేని సాంబశివరావు నీబద్ధత, పట్టుదల నిరంతరం ప్రజల శ్రేయస్సు కొరకు పని చేసే వ్యక్తిగా తనకు మీ గుండెల్లో చోటు ఉందని విషయం తెలిసిందే అని అన్నారు. అనంతరము ప్రతి వార్డ్ లో మహిళలు యువకులు వృద్ధులు నీరాజనాలు పట్టారు. ప్రచారంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... ప్రజలు నన్ను ఎంతగానో ఆప్యాయంగా ఆదరించారని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు నేను సుపరిచితుని పేదల బడుగుల అభ్యున్నతి కొరకు ఎన్నో రకాల ప్రజా సమస్యలపై పోరాటాలు చేసామన్నారు. ప్రతి ప్రాంతంలో ప్రతి గడప తనకు తెలుసని అన్నారు. ఎవరో వస్తారు ఏదో చెబుతారు మళ్ళీ కానరారు కానీ నేను మీ వాన్ని ఈ ప్రాంత నివాసిని మీ కష్టసుఖాల్లో మీ అండగా ఉండే నాయకున్ని, గతంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తులు నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కొరకు చేసింది ఏమీ లేదని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్న సమయంలో 2009 నుండి 2014 వరకు నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి తీసుకువచ్చిన నిధుల నుండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానన్నారు. నాటి అభివృద్ధిపనులను నేటి వరకు కొనసాగించి వాటిని మేమే తీసుకువచ్చామని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ ప్రాంత ప్రజలతో నా అనుబంధం 45 ఏళ్ల నుండి కొనసాగుతుంది. నిరంతరం ప్రజల మధ్యనే ఉండి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వారి అభివృద్ధికి తోడ్పడుతూ, ఎన్నో సంక్షేమ పథకాలను వారి చెంత చేర్చిన ఘనత ఈ ప్రాంత సిపిఐ పార్టీ దేనని చెప్పారు. నీతి, నిజాయితీ, నిబద్ధత తో ప్రజల పక్షాన పని చేసే పార్టీకి నాయకత్వం వహిస్తున్నందుకు నాకు ఎంతో గర్వంగా ఉందన్నారు. నవంబర్ 30న జరగబోవు ఎన్నికల్లో కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీను, నాగ సీతారాములు, నూకల రంగారావు, టిడిపి కనగాల అనంతరాములు నల్లమల వేణు, వీరమాచినేని రత్నాకర్, పొందూరి నరసింహారావు, వీరమాచినేని నరేష్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, అన్నారు వెంకటేశ్వర్లు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, శనగరపు శ్రీను కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ప్రజాపంత, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళలకు పెద్దపీట

- ప్రియాంక గాంధీ విజయభేరి సభను విజయవంతం చేయాలి
- మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు సునావత్ రాధా

తొర్రూరు, నవంబర్ 23 (మనం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే మహిళలకు పెద్దపీట వేసిందని మహిళా కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు లూనావత్ రాధా అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో మహిళ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మహిళలను చిన్నచూపు చూసిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. వేలాది మంది మహిళలు హత్యలకు గురవుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు.9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఇలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. పాలకుర్తిలో ఏకపక్షంగా పాలించి కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలని చూసిందన్నారు. ఎన్నికల్లో పాలకుర్తి కి సేవలు అందించే మంచి నాయకురాలు ఝాన్సీ రెడ్డి రావడం అదృష్టమన్నారు. మహిళలు ఏకమైతే బిఆర్ఎస్ సునామీలో కొట్టుకుపోతుందన్నారు. పాలకుర్తిలో పాలించే నాయకుడు ఎర్రబెల్లి మహిళల పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తారని విమర్శించారు.మహిళలు మంచి స్థాయిలో ఉంటే ఓర్చుకోలేని దయాకర్ రావును మహిళలు ఏకమై పాలకుర్తికి తరిమించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని యశస్విని రెడ్డిని 50 వేల మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.నేడు తొర్రూరు డివిజన్ కేంద్రంలో జరిగే ప్రియాంక గాంధీ విజయభేరి సభలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న మాట్లాడుతూ అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సంక్షేమ పథకాలు రావాలంటే రేషన్ కార్డులు అడుగుతున్నారని, సంక్షేమ పథకాలు రాకుండా ఉండాలంటే రేషన్ కార్డు ఇవ్వొద్దని ప్రభుత్వం నిర్ణయించుకుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇలాంటి ప్రభుత్వాన్ని తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి కోమళ్ల మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, తొర్రూరు, పెద్దవంగర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, చిలక దేవేంద్రమ్మ, ఉపాధ్యక్షురాలు శీలం హరిత, ముస్కు కవిత, పట్టణ అధ్యక్షురాలు రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి అండగా 'ఆర్జేసి' ఎన్‌సిసి విద్యార్థులు

- ఫ్లాగ్ డే సందర్భంగా విరాళాల సేకరణ
- ఆర్మీ రిలీఫ్ ఫండ్‌కు అందించేలా నిర్ణయం
- కార్యక్రమాన్ని ప్రారంభించిన కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ

ఖమ్మం, నవంబర్ 23, (మనం న్యూస్): అనేక విపత్తులు, ఆపత్కాలంలో సమాజానికి అండగా నిలుస్తున్న ఖమ్మం ఆర్జేసి కళాశాల ఎన్.సి.సి. విద్యార్థులు తాజాగా తమకు పెద్ద పండుగ అయిన్ ఫ్లాగ్ డే సందర్భంగా గురువారం మరో కార్యక్రమాన్ని చేపట్టారు. దేశ రక్షణ లో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వర్తించే ఆర్మీ ఉద్యోగులకు, ఆర్థిక స్థోమత లేక పోవడం వల్ల చదువుకు దూరమయ్యే సరస్వతీ పుత్రులకు అండగా నిలవాలని తలచారు.అనుకున్నదే తడవుగా తమ నిర్ణయాన్ని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణకు తెలియజేసి ఆయన సూచనల మేరకు విరాళాలు సేకరించి ఎన్.సి.సి. ఉన్నత అధికారులకు అందజేశారు.వారి ద్వారా సేకరించి నవి రాళాలను ఆర్మీ రిలీఫ్ ఫండ్‌కు, నిరుపేద విద్యార్థులకు అందజేయనున్నట్లు విద్యార్థులు తెలిపారు.కాగా విద్యార్థులు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తన విరాళాన్ని అందించి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తమ కళాశాల ఎన్.సి.సి.విద్యార్థులు గతంలో కూడా అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నారని తెలిపారు.ప్రభుత్వ కార్యక్రమాల్లో కూడా పలు సందర్భాల్లో పాల్గొని ప్రజలకు సేవ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని చేపట్టిన కళాశాల ఎన్.సి.సి. అధికారి టి.గౌతమితో పాటు క్యాడెట్లను ఆయన ఈ సందర్భంగా అభినందించారు.ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు యాజమాన్యం విద్యార్థులకు ఎల్ల వేళలా అండగా ఉంటుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆర్జే సి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కమల్‌రాజ్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక

మధిర, నవంబర్ 23, (మనం న్యూస్): ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతున్న వేళ కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ నేతలు వరుసగా షాక్ ఇస్తున్నారు. మధిర మండల పరిధిలోని నిదానపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. నిదానపురం గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు బాధా శ్రీనివాసరెడ్డితో పాటుగా ఆ పార్టీకి చెందిన 15 కుటుంబాలు వారు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారందరికీ బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వారు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం మరొకసారి ఏర్పడబోతుందని స్థానికంగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేని ఉంటేనే మధిర నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని, దీనికోసం తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

మీ ఓటుతో భట్టికి తోడుగా నిలవండి

- మీకు తోడు ఉంటా అభయమిస్తున్న
- 22వ వార్డులో ఎన్నికల ప్రచారంలో మల్లు నందిని

మధిర, నవంబర్ 23, (మనం న్యూస్): పేదలు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయడం ద్వారా ఆ పార్టీ ఆరు గ్యారెంటీలతో మీకు అభయహస్తంగా తోడుగా నిలబడుతుందని సీఎల్పీ నేత మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క సతిమణి నందిని విక్రమార్క. అమ్మమ్మటి మధుర నియోజకవర్గ మహిళలకు అభయ హస్తం ప్రజలకు హామీ ఇచ్చారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని 22 12 వార్డుల్లో డివిజన్ అధ్యక్షులు సువర్ణ కంటి రామకృష్ణ (ఎస్ఆర్‌కె) ఇన్చార్జి మొండితోక సుధాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించారు. వార్డు లో సమోసాల పద్మతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వీరిని పార్టీ కండువాలు కప్పి ప్రధానంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తమ సమస్యలను ఏకరువుపెట్టారు ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదని పలువురు సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. 10 ఏళ్లుగా ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని, అర్హులైన వారికి ఆసరా పెన్షన్లు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రచారంలో భాగంగా సువర్ణ కంటి రామకృష్ణ స్థానిక నాయకులతో కలిసి ధార నాగార్జున చల్లా నాగేంద్ర రామారావు లతో పాటు పలువురు ఇండ్లళ్లకు వెళ్లిన ఆమె వారి పరిస్థితులను చూసి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. దీనిపై స్పందించిన నందిని విక్రమార్క త్వరలోనే కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కానున్నదని అన్నారు. ఈ ప్రభుత్వంలో మీరు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు భట్టి విక్రమార్క కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పలువురురు మహిళా నాయకులు పాల్గొన్నారు.

అందరి నేస్తం .. కాంగ్రెస్ హస్తం

- తుమ్మల హయాంలోనే అభివృద్ధి
- కాంగ్రెస్ నేత మందడపు బ్రహ్మ రెడ్డి జోరుగా ఇంటింటి ప్రచారం
- ఈవీఎం నమూనాతో హస్తం గుర్తుపై చైతన్యం

ఖమ్మం, నవంబర్ 23, (మనం న్యూస్): కాంగ్రెస్ పాలనలోనే ఖమ్మం నగరం అభివృద్ధి చెందిందని ప్రముఖ కాంగ్రెస్ నేత మందడపు బ్రహ్మ రెడ్డి అన్నారు. 16వ డివిజన్ ధంసలాపురంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పథకాలను, ఎన్నికల మ్యానిఫెస్టోను ఇంటింటికీ తిరిగి వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రముఖ కాంగ్రెస్ నేత మందడపు బ్రహ్మ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వంద రోజుల్లోనే కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీ కార్డు హామీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2500 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. 500 కు గ్యాస్ సిలిండర్ ఇస్తామని, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం కల్పిస్తామని అన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ఎకరానికి 15000 రూపాయలు ఆర్థికసాయం చేస్తామన్నారు. మద్దతు ధరపై అదనంగా క్వింటాలకు 500 రూపాయ లబోనస్ ఇస్తామన్నారు. ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడంతో పాటు ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు సాయం చేస్తామన్నారు. చేయూత పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి నెలకు 4000 రూపాయల పింఛన్, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావు గెలిపించాలని కోరారు. ఆయన హయాం లోనే అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు సత్యాల వెంకటేశ్వర్లు, బొమ్మిశెట్టి రమేష్, తుమ్మా అప్పి రెడ్డి, లక్ష్మీనా రాయణ గౌడ్, నర్రా శ్రీనివాస రావు, రాజవర్ధన్ రెడ్డి, పసుపులేటి ఉపేందర్, బాల శౌరి, కణతలా నరసింహారావు పాల్గొన్నారు.

వ్యాపార సముదాయాల్లో పువ్వాడ ప్రచారం

ఖమ్మం, నవంబర్ 23, (మనం బ్యూరో): ఖమ్మం నగరం 37వ డివిజన్ కమాన్ బజార్, కస్బా బజార్ లోని వ్యాపార సముదాయాల్లో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ షాప్ టు షాప్ ప్రచారం నిర్వహించారు. బట్టల దుకాణం, స్టీల్ దుకాణం, ఫాన్సీ, బుక్ స్టాల్స్, రెడీమేడ్స్, మెడికల్ షాప్స్, స్వీట్ షాప్స్, ఎలక్ట్రికల్ దుకాణం ఇలా ప్రతి షాప్ కు వెళ్లి యాజమానులు, అక్కడ పని చేస్తున్న చిరు ఉద్యోగులను కలిసి ఓట్లు అభ్యర్థించారు.చిన్నారులు, మహిళలు అజయ్ కుమార్‌తో సెల్ఫ్‌లు దిగేందుకు ఉత్సాహం చూపారు. వారికి సెల్ఫ్ ఇచ్చి తనకు ఓటు వేయాలని కోరారు. ఖమ్మం నగరంలో వర్తక, వాణిజ్య వ్యాపారులు సజావుగా సాగేందుకు చిత్తశుద్ధితో పని చేశానని గుర్తు చేశారు. గడచిన తొమ్మిదిన్నర ఏళ్లుగా ఇక్కడ ఎలాంటి చందాలు, దందాలు లేకుండా ఎవరి వ్యాపారాలు వారు స్వేచ్ఛగా చేసుకునేందుకు తగిన చర్యలు తీసుకున్నామన్నారు. ముఖ్యంగా ఖమ్మం నగరం వేగంగా అభివృద్ధి చెందడం వల్ల మందకొడిగా ఉన్న వ్యాపారాలు వ్యాప్తి చెంది అనేక దుకాణాలు, షోరూమ్స్ ఇక్కడికి వచ్చాయని పేర్కొన్నారు. ఇక్కడ ప్రజలు తమ తమ జీవన విధానాలను అనుగుణంగా ఎవరి వ్యాపారాలు వారు చేసుకుని మంచి స్థితికి వచ్చేందుకు ఆఖి ప్రభుత్వం మీకు అండగా నిలిచింది అన్నారు.నేను లోకల్.. ఇక్కడి వాడిని.. ఇక్కడే పుట్టిన.. ఇక్కడే పెరిగిన.. ఇక్కడే మెడికల్ కళాశాల, హాస్పిటల్ పెట్టిన. ఖమ్మం పై నాకున్న ప్రేమ అభిమానం బయట నుండి వచ్చిన వ్యక్తులకు ఉండదన్నారు. కేవలం ఎన్నికలప్పుడే వచ్చి వెళ్లిపోయే వాళ్ళను పట్టించుకోవొద్దు అని, గెలిచినా ఓడినా మా కుటుంబం ఖమ్మంలోనే ఉందని చెప్పారు.వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తు పై ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమర్, షౌకత్ అలీ, గార్ల పాటి సంతోష్, తాసిఫ్, వినోద్ లాహోటి, అజీజ్, వీరేష్ గౌడ్, గణేష్, ఫారుక్, గౌరీ, నజిముద్దిన్, ఎస్కె షకిన, నాగేశ్వర రావు తదితరులు ఉన్నారు.

ఇవిఎం, వివి ప్యాట్ల కమీషనింగ్ ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్

సత్తుపల్లి, నవంబర్ 23, (మనం బ్యూరో): జ్యోతినిలయం హైస్కూల్లో చేపడుతున్న సత్తుపల్లి నియోజకవర్గ ఇవిఎం, వివిప్యాట్ల కమీషనింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ గురువారం తనిఖీ చేశారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివిప్యాట్ల కనెక్షన్లపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. కమీషనింగ్ ప్రక్రియలో చేయాల్సిన, చేయకూడని పనుల విషయమై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. కమీషనింగ్‌కి హాజరైన వివిధ పార్టీల ప్రతినిధులను కమీషనింగ్ ప్రక్రియను గమనించాలన్నారు. ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ నుండి, కమీషనింగ్ హాల్ వరకు సిసి కెమెరా ల ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించారు. సామాగ్రి అంతా చేరుకున్నది, లేనిది అడిగి తెలుసుకున్నారు. అడ్రెస్ ట్యాగ్ నెంబరింగ్ చెక్ చేసుకోవాలన్నారు. పేపర్ సీల్లు సరిచూసుకోవాలన్నారు. రిజర్వ్ పోలింగ్ సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రిసెప్షన్ కేంద్ర ఏర్పాట్లు చేయాలన్నారు. బస్సుల పార్కింగ్, కదలికలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సత్తుపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు సతేంద్ర సింగ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి సత్తుపల్లి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని పరిశీలించారు. ఇంతవరకు ఎన్ని ఓట్లు పోలయినది అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రానికి పాటించే నిబంధనలు, జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా సిబ్బందికి తెలిపారు. ఈ సందర్భంగా సత్తుపల్లి రిటర్నింగ్ అధికారి, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఏసీపీ రామానుజం, డిఏఓ శ్రీనివాసరావు, సత్తుపల్లి తహసీల్దార్ యోగేశ్వర్ రావు, మునిసిపల్ కమీషనర్ సుజాత, అధికారులు, తదితరులు ఉన్నారు.

చెన్నై సూపర్ కింగ్స్‌కు బిగ్ షాక్.. ఆ స్టార్ ఆల్‌రౌండర్ దూరం!

ఐపీఎల్ 2024 సీజన్ ప్రారంభానికి ముందే డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్కే) ఫ్రాంచైజీకి బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఆల్‌రౌండర్.. ఇంగ్లండ్ టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్.. ఐపీఎల్ 2024 సీజన్ నుంచి స్వతహాగా తప్పుకున్నాడు. వర్క్లోడ్ మేనేజ్ చేసుకోవడంతో పాటు ఫిట్గా ఉండేందుకు బెన్ స్టోక్స్ ఈ నిర్ణయం తీసుకున్నాడని చెన్నై సూపర్ కింగ్స్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఐపీఎల్ ముందు టీమిండియాతో ఇంగ్లండ్ ఐదు టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉండటం.. అనంతరం టీ20 ప్రపంచకప్ 2024 జరగనుండటంతో స్టోక్స్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. అతని నిర్ణయాన్ని చెన్నై సూపర్ కింగ్స్ గౌరవిస్తుందని, అతనికి తమ ఫ్రాంచైజీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపింది. 32 ఏళ్ల బెన్ స్టోక్స్ను ఐపీఎల్ 2023 మినీ వేలంలో తమ సంప్రదాయానికి విరుద్ధంగా చెన్నై సూపర్ కింగ్స్ రూ. 16.25 కోట్ల భారీ ధర పెట్టి కొనుగోలు చేసింది. గాయం కారణంగా రెండు మ్యాచ్లకే పరిమితమైన బెన్ స్టోక్స్.. మధ్యలోనే స్వదేశం వెళ్లిపోయాడు. అతని స్థానంలో జట్టులోకి వచ్చిన వెటరన్ ప్లేయర్ అజింక్యా రహానే సత్తా చాటడంతో సీఎస్కేకు భారీ నష్టం తప్పింది. లేకుంటే బెన్ స్టోక్స్ కారణంగా ఆ జట్టు తీవ్ర పరిణామాలు ఎదుర్కోనేది. వన్డే ప్రపంచకప్ 2023 ముగిసిన నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఐపీఎల్ 2024 సీజన్ నిర్వహణపై ఫోకస్ పెట్టింది. డిసెంబర్ రెండో వారంలో దుబాయ్ వేదికగా ఐపీఎల్ 2024 మినీ వేలాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. వన్డే ప్రపంచకప్ 2023 ముగిసిన నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఐపీఎల్ 2024 సీజన్ నిర్వహణపై ఫోకస్ పెట్టింది. డిసెంబర్ రెండో వారంలో దుబాయ్ వేదికగా ఐపీఎల్ 2024 మినీ వేలాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. బెన్ స్టోక్స్ స్వయంగా ఐపీఎల్ 2024 సీజన్ నుంచి తప్పుకోవడంతో చెన్నై సూపర్ కింగ్స్ అతన్ని వదిలేయనుంది. అయితే స్టోక్స్ను వదిలేసే విషయంపై చెన్నై సూపర్ కింగ్స్ ఎలాంటి అధికారిక ప్రకటన అయితే చేయలేదు. కానీ సీఎస్కే విడుదల చేసే ఆటగాళ్ల జాబితాలో అతని పేరు ముందే ఉండనుంది. వచ్చే నెలలో జరగనున్న ఐపీఎల్ 2024 మినీ వేలం కోసం మొత్తం 590 మంది ఆటగాళ్లు రిజిస్టర్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో నుంచి కొంతమందిని బీసీసీఐ షార్ట్ లిస్ట్ చేయనుంది.

అందుకే ఆ ముగ్గుర్ని పక్కన పెట్టాం

ఐదు టీ20ల సిరీస్లో భాగంగా ఆస్ట్రేలియాతో వైజాగ్ వేదికగా జరుగుతున్న తొలి మ్యాచ్లో టీమిండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. డ్యూ ప్రభావం చూపే అవకాశం ఉండటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని టీమిండియా తాత్కలిక కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. పిచ్ కండిషన్స్, టీమ్ కాంబినేషన్లోనే భాగంగానే వాషింగ్టన్ సుందర్, శివమ్ దూబే, ఆవేశ్ ఖాన్లను తుది జట్టులోకి తీసుకోలేదని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నాం. వికెట్ చూడటానికి చాలా బాగుంది. సెకండ్ ఇన్నింగ్స్ సమయంలో డ్యూ వచ్చే అవకాశం ఉంది. అప్పుడు పిచ్ బ్యాటింగ్కు మరింత అనుకూలంగా ఉండనుంది. ప్రపంచకప్ ఫైనల్ ఓటమిని జీర్ణించుకోవడం చాలా కష్టం. ఈ సిరీస్లో అనేక సానుకూలంశాలను అంచనా వేస్తున్నాం. జట్టులోని కుర్రళ్లంతా ఫ్రాంచైజీ క్రికెట్తో పాటు దేశవాళీ క్రికెట్ ఆడారు. వారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆటను ఆస్వాదించాలని మాత్రమే చెప్పాను. పిచ్ కండిషన్స్ నేపథ్యంలో వాషింగ్టన్ సుందర్, శివమ్ దూబే, ఆవేశ్ ఖాన్లను తుది జట్టులోకి తీసుకోలేదు.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ గెలిస్తే తాము కూడా బౌలింగ్ తీసుకునేవాళ్లమని ఆస్ట్రేలియా తాత్కలిక సారథి మాథ్యూ వేడ్ తెలిపాడు. 'మేం కూడా బౌలింగ్ చేయాలనుకున్నాం. పిచ్ కొంచెం నెమ్మదిగా కనిపిస్తోంది. డ్యూ కూడా రానుంది. భారత్లో సత్తా చాటేందుకు మా కుర్రాళ్లకు ఇది సువర్ణవకాశం. తదుపరి ప్రపంచకప్కు 10-12 మ్యాచ్లే ఆడాల్సి ఉండటంతో.. ఈ సిరీస్ నుంచే మా ప్రిపరేషన్ను మొదలు పెడుతున్నాం. ప్రపంచకప్ ఆడిన ఆటగాళ్లు మ్యాక్స్వెల్, జంపా,

ట్రావిస్ హెడ్ ఈ మ్యాచ్ ఆడటం లేదు. వారికి విశ్రాంతి ఇచ్చాం.'అని మాథ్యూ వేడ్ చెప్పుకొచ్చాడు.

తుది జట్లు:

ఆస్ట్రేలియా: మాథ్యూ షార్ట్, స్టీవ్ స్మిత్, జోష్ ఇంగ్లీస్, ఆరోన్ హార్డీ, మార్కస్ స్టోయినీస్, టీమ్ డేవిడ్, మాథ్యూ వేడ్, సీన్ అబాట్, నాథన్ ఎల్లిస్, జాసన్ బెహ్రెండార్ఫ్, తన్వీర్ సంఘా

భారత్: రుతురాజ్ గైక్వాడ్, యశస్వీ జైస్వాల్, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, రింకూ సింగ్, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, ముఖేష్ కుమార్, ప్రసిధ్ కృష్ణ

అందుకే ఆస్ట్రేలియా ఫస్ట్ బ్యాటింగ్ చేయలేదు

చెన్నై: వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో టీమిండియాకు ఎదురైన ఘోర పరాజయంపై రవిచంద్రన్ అశ్విన్ స్పందించాడు. అసాధారణ ప్రదర్శనతో ఆస్ట్రేలియా ఛాంపియన్గా నిలిచిందని కొనియాడాడు. గత ఆదివారం ఆస్ట్రేలియాతో అహ్మదాబాద్ వేదికగా జరిగిన ప్రపంచకప్ ఫైనల్లో టీమిండియా 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఇక ఈ టోర్నీలో ఒకే ఒక్క మ్యాచ్ ఆడిన అశ్విన్.. తర్వాత 10 మ్యాచ్లకు బెంచ్కే పరిమితమయ్యాడు. తాజాగా తన యూట్యూబ్ చానెల్ వేదికగా ప్రపంచకప్ అనుభవాలను అభిమానులతో పంచుకున్నాడు. మెగా టోర్నీ ఫైనల్లో ఆస్ట్రేలియా అనుసరించిన వ్యూహాలను వివరించాడు. 'వన్డే ప్రపంచకప్ 2023లో నేను ఒక మ్యాచ్కే పరిమితం అవుతానని ఊహించలేదు. నేను మంచి రిథమ్తో బౌలింగ్ చేసినా.. జట్టుకు అవసరపడలేదు. దాంతో తుది జట్టులో నాకు చోటు దక్కలేదు. ప్రపంచకప్ ఫైనల్లో ఆస్ట్రేలియా అమలు చేసిన వ్యూహాలు నన్ను ఆశ్చర్యపరిచాయి. ముఖ్యంగా ప్యాట్ కమిన్స్ ఆస్ట్రేలియాను నడిపించిన తీరు అద్భుతం. కోహ్లీ, అయ్యర్లను వ్యూహాత్మకంగా బౌలింగ్ చేసి ఔట్ చేశాడు. టోర్నీ ఆరంభంలో విఫలమైన కమిన్స్.. చివరి నాలుగు మ్యాచ్లో సత్తా చాటాడు. కమిన్స్ మాస్టర్ క్లాస్ వ్యూహాలకు నిదర్శనం. నలుగురు నుంచి ఐదు మంది ఫీల్డర్లను మోహరించి.. అతను ఆఫ్ స్పిన్నర్లా బౌలింగ్ చేసిన విధానం అద్భుతం. ముఖ్యంగా స్టంప్ లైన్ హిట్ చేస్తూ ఆఫ్ కట్టర్లు వేసి భారత బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. స్టంప్ లైన్ దిశగా 6 మీటర్లలోపే అతను బౌలింగ్ చేసాడు. బ్యాటర్లకు డ్రైవ్ షాట్లు ఆడే అవకాశం ఇవ్వలేదు. ప్రతీ ఓవర్లో మూడు బాల్స్ అలాగే వేశాడు. ఇదే సమయంలో కమిన్స్ బౌలింగ్ చేస్తున్నంత సేపు మిడాఫ్లో ఫీల్డర్ కూడా పెట్టుకోలేదు. నిజంగా అతని బౌలింగ్ ఓ మాస్టర్ క్లాస్. ఆస్ట్రేలియా వ్యూహాలు నన్ను ఆశ్చర్యపరిచాయి. ఇన్నింగ్స్ మధ్యలో నేను ఆసీస్ చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిలీ దగ్గరకు వెళ్లాను. ఎప్పుడూ ఫస్ట్ బ్యాటింగ్ చేసినట్లుగా ఈసారి ఎందుకు చేయడం లేదని ప్రశ్నించాను. దానికి అతను.. మేము ఇక్కడ చాలా ద్వైపాక్షిక సిరీస్లు ఆడాం. అలాగే ఐపీఎల్ మ్యాచ్లు కూడా ఆడాం. ఎర్రమట్టి పిచ్ అయితే పగుళ్లు వస్తుంది. కానీ నల్లమట్టి పిచ్ అలా కాదు. అలాగే రాత్రివేళ మరింత మంచిగా ఉంటుంది. ఎర్రమట్టి పిచ్ మీద మంచు ప్రభావం ఉండదు. అయితే నల్లమట్టి మీద మధ్యాహ్నం బంతి స్పిన్ తిరుగుతుంది. కానీ రాత్రి సమయానికి అది కాంక్రీట్ మాదిరిగా బ్యాటింగ్కు అనుకూలంగా మారిపోతుంది. ఇదే మా అనుభవం అని చెప్పాడు'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

విక్రమ్ మీట్స్ జైలర్.. పర్‌ఫెక్ట్ పిక్చర్

ఇద్దరు స్టార్ హీరోలు ఒకే చోట చేరితే.. ఆరోజు ఫ్యాన్స్కు పండగే. ఒకే ప్లేస్లో రెండు సినిమాలు షూటింగ్ జరుపుకుంటున్న సమయంలో ఒక హీరో వెళ్లి మరో హీరోను పలకరించడం జరుగుతూ ఉంటుంది. అది అందరికి తెలుసు. ఇక్కడ కూడా అదే జరిగింది. కోలీవుడ్ స్టార్ హీరోస్.. ఒకే ఫ్రేమ్ లో మరోసారి కనిపించి ఫిదా చేసారు. ఆ స్టార్ హీరోస్ ఎవరో కాదు.. సూపర్ స్టార్ రజనీకాంత్, విశ్వ నటుడు కమల్ హాసన్. వీరికి వయస్సుతో సంబంధం లేదు. 60 దాటినా కూడా ఇంకా కుర్ర హీరోలలానే వరుస సినిమాలను చేస్తూ.. కుర్ర హీరోలకే దడలు పుట్టిస్తున్నారు. ఇక ప్రస్తుతం కమల్.. ఇండియన్ 2 షూటింగ్తో బిజీగా ఉండగా .. రజినీ తలైవర్ 170 సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ రెండు సినిమాలను నిర్మిస్తుంది లైకా ప్రొడక్షన్స్ కావడం విశేషం. షూటింగ్ కోసం వచ్చిన ఈ ఇద్దరు లెజెండ్స్.. మీట్ అయ్యాయి.. కొద్దిసేపు ముచ్చ టించుకున్నారు. దాదాపు 21 ఏళ్ళ తరువాత వీరు ఒకే స్టూడియోలో కలిసి ఉండడం విశేషమని మేకర్స్ చెప్పుకొచ్చారు. వీరిద్దరి మధ్య ఉన్న స్నేహ బంధం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇక ఈ ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్గా మారాయి. ఈ ఫొటోలను లైకా ప్రొడక్షన్స్ షేర్ చేస్తూ.. 'ఇండియన్ సినిమా ఖ్యాతిని పెంచిన ఇద్దరు లెజెండ్స్ కమల్ హాసన్, రజినీకాంత్.. తమ ఫిలమ్స్ అయిన ఇండియన్ 2 , తలైవర్ 170 కోసం 21 ఏళ్ళ తరువాత ఒకే స్టూడియోలో కలిసిన మధుర క్షణం. లైకాప్రొడక్షన్స్ ఈ రెండు చిత్రాలను నిర్మిస్తున్నందుకు చాలా సంతోషంగా మరియు గర్వంగా ఉంది' అని రాసుకొచ్చింది. మరి ఈ రెండు సినిమాలతో లైకా ఎలాంటి విజయ కేతనం ఎగురవేస్తుందో చూడాలి.

మనం సినిమా

manamcinema

మైసూర్‌లో అడుగుపెట్టిన గేమ్ ఛేంజర్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ మళ్లీ రంగంలోకి దిగుతున్నాడు. గేమ్ ఛేంజర్గా మారి సెట్స్లో జాయిన్ అవ్వనున్నాడు. క్రియేటివ్ డైరెక్టర్ శంకర్తో రామ్ చరణ్ చేస్తున్న ఈ పాన్ ఇండియా సినిమా రెగ్యులర్ షూటింగ్ కొత్త షెడ్యూల్ మైసూర్లో జరగనుంది. ఈ షెడ్యూల్ కోసం చరణ్ మైసూర్లో అడుగుపెట్టాడు. ఇండియన్ 2 షూటింగ్లో బిజీగా ఉండి శంకర్ గేమ్ ఛేంజర్ షూటింగ్కి కాస్త బ్రేక్ ఇచ్చాడు. మళ్లీ రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ అవుతుంది

కాబట్టి ఇక్కడి నుంచి బ్యాక్ టు బ్యాక్ షెడ్యూల్స్ కంప్లీట్ చేస్తే గేమ్ ఛేంజర్ సినిమా 2024 జనవరి ఎండింగ్ లేదా ఫెబ్రవరి కంప్లీట్ చేసుకునే ఛాన్స్ ఉంది. గేమ్ ఛేంజర్ రిలీజ్ వచ్చే సమ్మర్ తర్వాతే ఉండే అవకాశం ఉంది.

టాలీవుడ్ హీరోయిన్ హేబా పటేల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. కుమారి 21ఊ సినిమా తో పాపులర్ అయిన ఈ భామ ఆ తరువాత వరుస సినిమాలలో నటించి మెప్పించింది. కానీ ఆ రేంజ్ హిట్ మాత్రం అందుకోలేదు.. ఈ భామ మళ్లీ ఫామ్ లోకి వచ్చేందుకు ఎంతగానో ప్రయత్నిస్తోంది. ఈ భామ సినిమాలతో పాటు వెబ్ సిరీస్లలో కూడా తనదైన నటనతో ఎంతగానో ఆకట్టుకుంటుంది.. వచ్చిన ఆఫర్లను వినియోగించుకుంటూ ప్రేక్షకులను అలరిస్తుంది. చిన్న సినిమాలకూ ఓకే చెబుతూ వెండితెరపై రానిస్తుంది. హేబా పటేల్ ఆ మధ్య వచ్చిన 'ఓదేల రైల్వే స్టేషన్'తో కీలక పాత్ర లో నటించి అందరినీ ఆకట్టుకుంది. డీగ్లామర్ రోల్లో నటించిన కూడా తన పెర్ఫామెన్స్తో అదరగొట్టింది. అభిమానుల నుంచే కాకుండా ప్రేక్షకుల నుంచి కూడా మంచి రెస్పాన్స్ సొంతం చేసుకుంది. రీసెంట్గా ఈ భామ నటించిన 'అలా నిన్ను చేరి' చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ భామ సోషల్ మీడియాలో కూడా ఎంతో యాక్టీవ్గా ఉంటుంది.. వరుసగా తన గ్లామర్ ఫొటోలను నెట్టింట షేర్ చేస్తుంది. బ్యూటీఫుల్ లుక్స్లో మెరుస్తూనే మరోవైపు గ్లామర్ విందుతోనూ మతులు పోగొడుతుంది. అదిరిపోయే అవుట్ ఫిట్లలో ఫొటోషూట్లు చేస్తూ ఎంతగానో ఆకట్టుకుంటోంది. తనదైన ఫ్యాషన్ సెన్స్తో తెగ అట్రాక్ట్ చేస్తోంది. తాజాగా ఈ భామ షేర్ చేసిన ఫొటోలు చూపు తిప్పుకోకుండా చేసింది. తాజాగా హేబా పటేల్ పద్ధతిగా చీరకట్టు లో మెరిసింది.. పట్టుచీరలో ట్రెడిషనల్గా మెరిసి కుర్రాళ్ల హృదయాలను కొల్లగొట్టింది. సంప్రదాయమైన లుక్తో అభిమానులను ఎంతగానో అలరించింది.మరోవైపు కొంగు పక్కకు జరిపి ఎద అందాలు చూపిస్తూ మతి పోగొడుతుంది. హేబా పటేల్ గతంతో పోల్చితే ఇప్పుడు కాస్తా బొద్దుగా మారింది. బరువు పెరిగినా కూడా తన గ్లామర్తో ఆకట్టుకుంటుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.